E69 NEWS

# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు    జాతీయ తెలుగు దినపత్రిక


విలేకరులు కావలెను
E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో
పని చేయుటకు నియోజకవర్గాలవారీగా
విలేకరులు కావలెను వాట్సాప్ నెం:
9959812941-9949356387


PUBLISHED: TELANGANA    సంపుటి :01    సంచిక :171    ఆదివారం 31 మే 2026    ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్    పేజీలు: 08    వెల :05/-

## మీకు ధాన్యం కొనే చేతగాక కేంద్రంపై విమర్శలా? -కిషన్ రెడ్డి


2 లో

**న్యూస్ డెస్క్, తెలుగు గళం న్యూస్, మే 30:** ధాన్యం కొనుగోలుకు కేంద్రం సహకరించడం లేదని అయినా రైతులకు ఇబ్బంది లేకుండా మేమే కొంటున్నామని ముఖ్యమంత్రి, మంత్రులు చేస్తున్న ఆరోపణకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ధాన్యం సేకరణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అని కేంద్ర ప్రభుత్వం ఎప్పుడూ ధాన్యం తీసుకోదన్నారు. శనివారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన రాష్ట్ర ప్రభుత్వ తీరు వల్లే రైతులు

## అమరావతిలో 114 సంస్థలకు 1,269 ఎకరాలు కేటాయింపు

**న్యూస్ డెస్క్, తెలుగు గళం న్యూస్, మే 30:** అమరావతిలో ఇప్పటివరకూ 114 సంస్థలకు 1269 ఎకరాలు కేటాయించాం అన్నారు మంత్రి నారాయణ.. వీటిలో 70 ప్రభుత్వ సంస్థలు,44 ప్రైవేటు సంస్థలు ఉన్నాయన్నారు. మొత్తం 114 సంస్థల్లో 3 సంస్థలు కొన్ని కారణాలతో కేటాయింపులు రద్దు చేసుకున్నాయన్నారు నారాయణ. మరో 3 సంస్థలకు గతంలో కేటాయించిన దానికి బదులు వేరే చోట భూకేతయింపు చేశామని చెప్పారు. రాజధాని లో భూ కేటాయింపు లపై మంత్రి వర్గ ఉప సంఘం సమావేశమైంది.రాజధాని నిర్మాణ పనులకు డీజిల్ కొరత లేదన్నారు. నారాయణ.. అమరావతి లో భూముల కేటాయించమని తెలుగు సినీ పరిశ్రమ నుంచి ఎలాంటి ప్రతిపాదన



2 లో

రాలేదన్నారు మంత్రి నారాయణ.. ముంబై నుంచి కొన్ని సంస్థలు ముందుకు వచ్చాయన్నారు. వచ్చిన సంస్థల ఆర్థిక పరిస్థితులు చూసి భూ కేటాయింపు జరుగుతుంది అన్నారు మంత్రి. నారాయణ.

## మరోసారి కలకలం

### రూ. 500 నోట్లే టార్గెట్..!



## నిరాడంబరంగా డీకే శివకుమార్ ప్రమాణ స్వీకారం


2 లో

**న్యూస్ డెస్క్, తెలుగు గళం న్యూస్, మే 30:** కర్ణాటక రాజకీయాల్లో కీలక ఘట్టం ఆవిష్కృతం కాబోతోంది. కర్ణాటక సీఎల్పీ నేతగా.. డీకే శివకుమార్ పేరును సిద్ధరామయ్య ప్రతిపాదించగా.. ఆ ప్రతిపాదనను పరమేశ్వర బలపరిచారు. అసెంబ్లీలో ఉన్న ఎమ్మెల్యేలు డీకే శివకుమార్‌కు మద్దతు తెలపడంతో ఆయనే సీఎల్పీ నేతగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో.. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా ప్రస్తుత డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ జూన్ 3న ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

## తెలంగాణ పాలిటిక్స్‌లో హాట్ టాపిక్

### మంత్రి పదవిపై స్పీకర్ గడ్డం ప్రసాద్ గురి..!

**న్యూస్ డెస్క్, తెలుగు గళం న్యూస్, మే 30:** మంత్రివర్గ ప్రక్షాళన నేపథ్యంలో కేబినెట్‌లోకి తీసుకోవడానికి అధిష్టానం స్పీకర్ పేరును పరిశీలిస్తున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఢిల్లీలో ఏఐసీసీ కీలక నేత రాహుల్ గాంధీని శుక్రవారం గడ్డం ప్రసాద్ కలవడంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతున్నది. మంత్రి పదవి కోసమే ఆయన ప్రయత్నిస్తున్నారని, అందుకే రాహుల్ తో భేటీ అయ్యారనే ప్రచారం జరుగుతున్నది. నిజానికి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గడ్డం ప్రసాద్ మంత్రి పదవిని ఆశించారు. కానీ సామాజిక సమీకరణాల నేపథ్యంలో కేబినెట్ లోకి తీసుకోవడం కుదరకపోవడంతో ఆయనకు స్పీకర్ పదవి ఇచ్చారు. త్వరలో జరగనున్న మంత్రివర్గ ప్రక్షాళనలో కొందరు మంత్రులను తప్పించి, కొత్త వారికి ఛాన్స్ ఇవ్వొచ్చనే ప్రచారం జరుగుతుండగా.. గడ్డం ప్రసాద్ పేరును అధిష్టానం పరిశీలిస్తున్నట్టు చర్చ జరుగుతున్నది.


**ఆయన కంటే జూనియర్లకు పదవి..**

ఉమ్మడి రాష్ట్రంలో గడ్డం ప్రసాద్ మంత్రిగా పనిచేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఆయన వరుసగా రెండు సార్లు ఓడిపోయారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన తర్వాత రేవంత్ రెడ్డి కేబినెట్‌లో మంత్రి పదవి వస్తుందని ఆశించారు. జిల్లాలు, సామాజిక సమీకరణాల కారణంగా ఆయనకు కేబినెట్‌లో చోటు దక్కలేదు. కానీ ఆయన సామాజిక వర్గంలో ఆయన కంటే జూనియర్లకు మంత్రి పదవి వరించింది.



## తెలంగాణ డీఈఈసెట్-2026 ఫలితాలు విడుదల

### వెబ్ ఆప్షన్ల తేదీలపై కీలక అప్ డేట్



2 లో

## బీఆర్ఎస్‌కు రేవంత్ సవాల్

- మీటర్లు పెడితే పోటీ చేయం
- బీఆర్ఎస్ తప్పుకుంటుందా?
- రైతు డిస్కంపై క్లారిటీ
- కేసీఆర్‌పై సీఎం ఫైర్
- ఉచిత కరెంట్ కొనసాగుతుంది
- దేశంలో తొలి రైతు డిస్కం
- బీజేపీపై ఘాటు విమర్శలు
- ధాన్యం కొనని కేంద్రం
- ట్రాక్టర్లతో వస్తామన్న సీఎం
- 62 లక్షల టన్నుల కొనుగోలు
- సన్న వడ్లకు బోనస్
- మోడీపై ప్రశ్నల వర్షం
- కేటీఆర్‌పై ఆరోపణలు
- జీహెచ్ఎంసీపై కీలక వ్యాఖ్యలు



**న్యూస్ డెస్క్, తెలుగు గళం న్యూస్, మే 30:** రైతు డిస్కంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న వేళ బీఆర్ఎస్?కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాలెంజ్ విసిరారు. మోటార్లకు మీటర్లు పెట్టినా, రైతులకు ఉచిత విద్యుత్ నిలిపివేసినా వచ్చే ఎన్నికల్లో మేం పోటీ చేయబోమని, ఒకవేళ మోటార్లకు మీటర్లు పెట్టకపోయినా, ఉచిత విద్యుత్ కొనసాగించినా ఎన్నికల్లో పోటీ నుంచి బీఆర్ఎస్ తప్పుకుంటుందా? అని సవాల్ చేశారు. ఇవాళ మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన సీఎం.. రాజకీయ లబ్ధి కోసం కేసీఆర్ రైతుల ముసుగులో లైఫ్ లైన్ కోసం ప్రయత్నిస్తున్నారని హాట్ కామెంట్స్ చేశారు. రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిచెందుకే రైతు డిస్కం అని సీఎం స్పష్టం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న విద్యుత్ వినియోగాన్ని రైతు డిస్కంకు కనెక్ట్ చేస్తున్నట్లు తెలిపారు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా ఎక్కడాలేని విధంగా రైతు డిస్కంను ఏర్పాటు చేశామని రైతు డిస్కం ఏర్పాటుతో జవాబుదారీతనం పెరుగుతుందన్నారు. ప్రభుత్వానికి అవసరాన్ని బట్టి తక్కువ ధరకే విద్యుత్ కొనుగోలు చేసే వెసులుబాటు కలుగుతుందన్నారు. రైతు డిస్కంపైన ఈఆర్?సి పబ్లిక్ హియరింగ్ నిర్వహిస్తోందని అప్పుడే డిస్కంలో ఉద్యోగులు లేరని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. రైతు డిస్కం వద్దన్న వారు దాని గురించి ఎందుకు విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

**బస్సు యాత్రలు చేసిన వారింటికి ట్రాక్టర్లపై వస్తాం:** బీజేపీ, బీఆరెస్ అబద్ధాల పునాదులపై పార్టీలను బతికించుకోవాలని ప్రయత్నిస్తున్నాయని సీఎం విమర్శించారు. వడ్లు కొనుగోలు చేయనిది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎంఎస్పి ప్రకటించి వదిలేస్తే మా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తోందన్నారు. మీ ప్రభుత్వం కొన్నది ఎంత మేం కొంటున్నది ఎంత? అని ప్రశ్నించారు. వరి, జొన్న, మొక్కజొన్నలు మొత్తం మా ప్రభుత్వం కొంటుందని మేం కొన్న మొత్తం పంట కేంద్రం కొనాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకపోతే బస్సులు వేసుకుని యాత్రలు చేసిన బీజేపీ నేతల ఇళ్లకు ట్రాక్టర్లపై వచ్చి ధాన్యం పోస్తామని హెచ్చరించారు. 62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఈ రోజు వరకు కొనుగోలు చేశామని , తడిచిన ధాన్యం కూడా మద్దతు ధరకు కొనుగోలు చేశామన్నారు. సన్న వడ్లకు బోనస్ ఇస్తామని స్పష్టం చేశారు.

## మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్ట్


2 లో

# అమరావతిలో 114 సంస్థలకు 1,269 ఎకరాలు కేటాయింపు

మొదటి పేజీ తరువాయి



ఇక, అమరావతి నిర్మాణ పనులకు డీజిల్ కొరత లేదని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో భారీ నిర్మాణాలను వాయిదా వేసుకోవాలని ప్రధాని సూచించినప్పటికీ, అమరావతి రాష్ట్ర రాజధాని కావడంతో నిర్మాణ పనులను కొనసాగిస్తున్నామని తెలిపారు. రాజధాని కోసం 29 వేల మంది రైతులు ఎంతో నమ్మకంతో తమ భూములను ఇచ్చారని, గత ఐదేళ్లలో అమరావతి నిర్మాణం నిలిచిపోయిందని గుర్తుచేశారు. ఇప్పుడూ రాజధాని నిర్మాణాన్ని నిలిపివేస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారని, వారి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అమరావతి అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తోందని మంత్రి అన్నారు. రైతులు ఇబ్బంది పడకుండా రాజధాని నిర్మాణాన్ని వేగవంతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మరోవైపు, తెలుగు సినీ పరిశ్రమ నుంచి అమరావతిలో భూముల కేటాయింపుపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రతిపాదన రాలేదని మంత్రి నారాయణ వెల్లడించారు. అయితే ముంబైకి చెందిన కొన్ని సినీ, వ్యాపార సంస్థలు ఆసక్తి చూపుతున్నాయని తెలిపారు. భూముల కేటాయింపుకు ముందు ఆయా సంస్థల ఆర్థిక స్థితిగతులను పరిశీలించేందుకు ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్లు, బ్యాలెన్స్ షీట్లు సమర్పించాలని కోరుతున్నామని చెప్పారు.

# మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్ట్



న్యూస్ డెస్క్, తెలుగు గళం న్యూస్, మే 30: బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్ట్ అయ్యారు. తెలంగాణ భవన్ వద్ద సుమన్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఉదయం నుండి హైడ్రామా తరవాత ఎట్టకేలకు పోలీసులు సుమన్ ను అదుపులోకి తీసుకున్నారు. ఉద్రిక్త వాతావరణంలో ఆయనను అదుపులోకి తీసుకున్న పోలీసులు నాంపల్లికి తరలిస్తున్నారు. ఇటీవల సింగరేణిపై ఇటీవల చేసిన వివాదాస్పదాస్పద వ్యాఖ్యల కారణంగా పోలసులు సుమన్ ను అదుపులోకి తీసుకున్నారు. ఇక సుమన్ అరెస్టుకు ముందు మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల గురించి ప్రశ్నిస్తే అక్రమ కేసులుపెట్టి జైలుకు పంపిస్తోందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలోనూ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తనపై 226 కేసులు పెట్టిందన్నారు. సుమారు నాలుగు సందర్భాల్లో తనపై లాఠీ ఛార్జ్ జరిగిందని చెప్పారు. ఉద్యమం సమయంలో చర్లపల్లి, చంచల్ గూడ జైళ్లకు తరలించారన్నారు.

మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి తనను వేధిస్తోందన్నారు. మొన్న క్యాతనపల్లి మున్సిపాలిటీని అక్రమంగా దక్కించుకునేందుకు తనను జైలుకు పంపించారని చెప్పారు. జైలులో తనకు అనేక ఇబ్బందులు ఎదురయ్యాయని, కనీస వసతులు కల్పించకుండా ఇబ్బందిపెట్టారని చెప్పారు. 2014 ఎంపీగా, 2019లో ఎమ్మెల్యేగా గెలిచానని ఓడినా ప్రజల్లో ఉంటూ ప్రశ్నిస్తున్నానని అన్నారు. ప్రశ్నిన్నాననే సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ కలిసి కుట్ర పూరితంగా తనను జైలుకు పంపిస్తున్నారని చెప్పారు. సింగరేణిలో వారసత్వ ఉద్యోగాల గురించి తాను ప్రశ్నించానని తెలిపారు. సింగరేణిలో జరిగిన కుంభకోణాల గురించి నిలదీశానని తెలిపారు.

# యువతకు ఉపాధి పండుగ..91 వేల మందికి యువవికాసం



న్యూస్ డెస్క్, తెలుగు గళం న్యూస్, మే 30: రాష్ట్రంలోని గిరిజనులు ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం కావడానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ఇందులో భాగంగా గిరిజన సహకార ఆర్థికాభివృద్ధి సంస్థ (ట్రైకార్) బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. గిరిజనుల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా రూ.2,546.24 కోట్లతో రూపొందించిన ప్రతిష్టాత్మక వార్షిక రుణ ప్రణాళికకు ట్రైకార్ బోర్డు అధికారికంగా ఆమోదం తెలిపింది. హైదరాబాద్‌లో శుక్రవారం నిర్వహించిన ట్రైకార్ బోర్డు ఉన్నత స్థాయి సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నారు. ఈ సదస్సులో ట్రైకార్ ఛైర్మన్ బెల్లయ్యనాయక్, సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బీఎం సంతోష్‌తో పాటు ఉన్నతాధికారులు లక్ష్మీప్రసాద్, శంకర్‌రావు తదితరులు పాల్గొని ప్రణాళికల అమలుపై విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా ట్రైకార్ ఎండీ బీఎం సంతోష్ వార్షిక ప్రణాళికకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. ఈ భారీ బడ్జెట్ ప్రణాళిక ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,36,184 మంది గిరిజన యువతీ యువకులకు నూతన ఉపాధి, వ్యాపార అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మొత్తం కేటాయించిన రూ.2,546.24 కోట్లలో సింహభాగం అంటే.. రూ.2,085 కోట్లను ప్రభుత్వం సబ్సిడీ రూపంలోనే భరిస్తుండటం విశేషం. మిగిలిన రూ.461.24 కోట్లను వివిధ బ్యాంకుల ద్వారా రుణాల రూపంలో లబ్ధిదారులకు ఇప్పించి పథకాలను విజయవంతంగా అమలు చేస్తామన్నారు. ఈ వార్షిక ప్రణాళికలో రాజీవ్ యువవికాసం, ఆదిమ గిరిజనులకు జీవనోపాధి, గ్రామీణ రవాణా పథకం, గిరిజన రైతులకు యాంత్రీకరణ పథకం, సీఎంఎస్టీఈఐ, ఇందిరా సౌరగిరి జలవికాసం, నైపుణ్య అభివృద్ధి శిక్షణ వంటి పటిష్ట కార్యక్రమాలను పొందుపరిచారు.

గిరిజన యువతలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసి వారిని స్వయం ఉపాధి వైపు నడిపించడానికి రాజీవ్ యువవికాసం పథకం కింద గరిష్టంగా రూ.1,225.79 కోట్లు కేటాయించారు. దీని ద్వారా రికార్డు స్థాయిలో 91,687 మందికి స్వయం ఉపాధి యూనిట్లను అందజేస్తారు. ఇందులో ప్రభుత్వ రాయితీ వాటా రూ.1,000 కోట్లు కాగా.. మిగిలిన రూ.225.79 కోట్లను బ్యాంకు రుణంగా సమకూరుస్తారు. అట్టడుగున ఉన్న గిరిజన కుటుంబాల జీవన ప్రమాణాలు పెంచేందుకు రూ.521.24 కోట్ల మొత్తం వ్యయంతో ఆదిమ గిరిజనుల జీవనోపాధి పథకాన్ని రూపకల్పన చేశారు. దీని ద్వారా 13,897 మందికి లబ్ధి చేకూరుతుంది. ఇందులో బ్యాంకు రుణం రూ.311.24 కోట్లు కాగా, ప్రభుత్వ సబ్సిడీ రూ.210 కోట్లుగా ఉంది.

క్యూర్ పరిధిలోని ప్రాంతాలలో రవాణా రంగాన్ని పర్యావరణహితంగా మార్చేందుకు ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సుమారు 7,500 మంది గిరిజన లబ్ధిదారులకు చెందిన పాత డీజిల్, పెట్రోల్ ఆటోలను వంద శాతం ఉచిత ప్రభుత్వ రాయితీతో బ్యాటరీ ఆధారిత విద్యుత్తు వాహనాలుగా మారుస్తారు. ఇందుకోసం ట్రైకార్ రూ.150 కోట్లు ఖర్చు చేయనుంది. గిరిజన యువతను ఉన్నత స్థాయి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి గిరిజన నవ పరిశ్రమల పథకం కింద రూ.200 కోట్లతో 100 భారీ యూనిట్లను మంజూరు చేయనున్నారు. ఈ ప్రాజెక్టులో ప్రభుత్వ సబ్సిడీ రూ.50 కోట్లు, బ్యాంకు రుణం రూ.130 కోట్లుగా ఉంటుంది. మిగిలిన రూ.20 కోట్లను లబ్ధిదారుల వాటాగా భరించాల్సి ఉంటుంది.

గిరిజన యువతకు ఆధునిక రంగాలలో ఉపాధి లభించేలా రూ.75 కోట్ల వ్యయంతో 13,000 మందికి ప్రత్యేక నైపుణ్య శిక్షణ ఇస్తారు. అలాగే, వ్యవసాయాన్ని నమ్ముకున్న గిరిజన రైతుల కోసం రూ.600 కోట్ల భారీ అంచనాతో ఇందిరా సౌరగిరి జలవికాసం అమలు చేయనున్నారు. దీని ద్వారా 10 వేల మంది లబ్ధిదారుల పోడు భూములను సాగుయోగ్యంగా మార్చడంతో పాటు, ఉచితంగా సోలార్ బోరుబావులను ఏర్పాటు చేసి శాశ్వత నీటి వసతి కల్పిస్తారు. ఈ నిధులన్నీ సకాలంలో లబ్ధిదారులకు చేరేలా, ఎక్కడా అవినీతికి తావులేకుండా పారదర్శకంగా పథకాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్తామని ట్రైకార్ బోర్డు స్పష్టం చేసింది.

# మీకు ధాన్యం కొనే చేతగాక కేంద్రంపై విమర్శలా?.. కిషన్ రెడ్డి ఆగ్రహం

మొదటి పేజీ తరువాయి

ఎక్కడా లేని సమస్య ఇక్కడే ఎందుకు?:

ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వం వద్ సరైన ప్రణాళిక లేదని ప్రభుత్వం దృష్టంతా కమీషన్లు, కాంట్రాక్టులు, రియల్ ఎస్టేట్ పై ఉందని ఆరోపించారు. మేం యాత్ర చేసే వరకూ ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వం స్పందించలేదన్నారు. ఈ ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుంటోందని ధ్వజమెత్తారు. దేశంలో ఎక్కడా లేని సమస్య కేవలం తెలంగాణలో మాత్రమే ఎందుకు వస్తోందని ప్రశ్నించారు. పొరుగున ఉన్న ఏపీలో ప్రభుత్వం, అధికారులు సమన్వయం చేసుకుంటున్నారని చెప్పారు. గన్నీ బ్యాగులు సరఫరా చేయలేని దురదృష్టకర పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం ఉందని వీటిని ఓ ఆర్నెళ్ల ముందు వీటిని తెచ్చుకుంటే ఏం రోగం వచ్చిందని మండిపడ్డారు. ఇవాళ్టి వరకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన కొనుగోలు కోటా పూర్తి కాలేదని అలాంటిది మమ్మల్ని విమర్శించే నైతిక బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎక్కడిదన్నారు.

రేషన్ బియ్యంలో మోసం:

తెలంగాణలో ఉత్పత్తి అవుతున్న నాణ్యమైన సన్నబియ్యం ఇతర రాష్ట్రాలకు అక్రమంగా సరఫరా చేస్తూ అక్కడి నుంచి నాసిరకమైన సన్ని బియ్యం దిగుమతి చేసుకుంటున్నారని కిషన్ రెడ్డి ఆరోపించారు. వాటినే రేషన్ కార్డు లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నారని హాట్ కామెంట్స్ చేశారు. ఎవరి ఆశీస్సులతో ఇదంతా జరుగుతోందో తెలియాల్సిన అవసరం ఉందన్నారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న బియ్యంలో మోసం జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి తమాషా అయిపోయిందని మాటకు ముందు కేంద్ర ప్రభుత్వాన్ని నిందించడమే పనిగా మారిందన్నారు. వీళ్లు మాత్రమే నీతిగా పని చేస్తారనే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రైతు డిస్కం అంశం తన దృష్టికి రాలేదన్నారు. రబీ సీజన్‌కు సబ్సిడీ ఎందకు ఇవ్వలేదని ప్రశ్నించారు.

# ఎమ్మెల్యేలు జమీందార్లలా మారొద్దు..

## సొంత డబ్బా అసలే వద్దు: పీఏసీ భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి



న్యూస్ డెస్క్, తెలుగు గళం న్యూస్, మే 30: తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. గాంధీభవన్‌లో శుక్రవారం నిర్వహించిన కాంగ్రెస్ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని.. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధుల తీరుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాత్రింబవళ్లు కష్టపడి, సోషల్ మీడియా వారియర్లుగా మారి పార్టీని అధికారంలోకి తెచ్చిన కార్యకర్తలను ఇప్పుడు కొందరు నేతలు విస్మరిస్తున్నారని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం కొందరు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు జమీందార్లలా తయారయ్యారని.. ఈ ధోరణి మార్చుకుని అందరూ పార్టీ కోసం కష్టపడి పనిచేయాల్సిందేనని గట్టిగా హెచ్చరించారు.

పార్టీ క్యాడర్‌లో ఉత్సాహం నింపేందుకు సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా రంగంలోకి దిగుతున్నారు. ఇక నుంచి తాను ప్రతి 10 రోజులకోసారి క్షేత్రస్థాయి కార్యకర్తలను కలుస్తానని, నెలలో మూడు రోజుల సమయాన్ని పూర్తిగా వారికోసమే కేటాయిస్తానని ప్రకటించారు. ఇదే బాధ్యతను మంత్రులు, ప్రజాప్రతినిధులు కూడా తీసుకోవాలని స్పష్టం చేశారు. మంత్రులు తాము ఇన్‌ఛార్జిలుగా ఉన్న జిల్లాలకు ప్రతి 10 రోజుల్లో ఒకరోజు వెళ్లి.. పార్టీ కార్యక్రమాల కోసం పూర్తిగా సమయం కేటాయించాలని ఆదేశించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల ఛైర్‌పర్సన్లు, సీనియర్ నాయకులు వారంలో ఒకరోజు కచ్చితంగా నియోజకవర్గాలకు వెళ్లి కార్యకర్తలతో మమేకం కావాలన్నారు. నాతో సహా ఎవరు ఎక్కడికి వెళ్లాలనేది పీసీసీ అధ్యక్షుడే నిర్ణయిస్తారని సీఎం స్పష్టం చేశారు.

సోషల్ మీడియా వినియోగంపై ఎమ్మెల్యేల తీరును సీఎం తప్పుబట్టారు. కొందరు ఎమ్మెల్యేలు సోషల్ మీడియాలో కేవలం తమ వ్యక్తిగత ప్రచారం చేసుకోవడానికే ప్రాధాన్యత ఇస్తున్నారని పార్టీ, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం లేదని మండిపడ్డారు. పార్టీ బలోపేతం కోసం సోషల్ మీడియాను ఎలా సమర్థవంతంగా వినియోగించాలనే అంశంపై ఎమ్మెల్యేలకు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. అలాగే, గతంలో డిజిటల్ సభ్యత్వ నమోదులో కీలకంగా వ్యవహరించి రాహుల్ గాంధీ చేతుల మీదుగా సన్మానం అందుకున్న నాయకులను, కార్యకర్తలను గుర్తించి ఇప్పుడు వారి సేవలను వాడుకోవాలని సూచించారు. నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ దాదాపు పూర్తయిందని పార్టీకి ఇప్పుడు వేల సంఖ్యలో సర్పంచులు, మున్సిపల్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు ఉన్నారని గుర్తుచేశారు.

ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై కాంగ్రెస్ నాయకులంతా సమన్వయంతో, అప్రమత్తంగా పనిచేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. నేతలు క్షేత్రస్థాయికి వెళ్తేనే పోలింగ్ బూత్ స్థాయిలో కార్యకర్తలు చురుగ్గా పనిచేస్తారని చెప్పారు. ఈ ప్రక్రియలో ఓట్ల తొలగింపు కారణంగా సామాన్యులు, పేదలు, వలస కార్మికులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా లంబాడీలు, ఆదివాసీలు, దళితులు, మైనార్టీలు, మహిళల ఓట్లు తొలగిపోయే ప్రమాదం పొంచి ఉందని ఈ సమస్యలపై నాయకులంతా సంపూర్ణ అవగాహన పెంచుకోవాలన్నారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ, 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో 'సర్' పర్యవేక్షణకు ప్రత్యేక ఇన్‌ఛార్జులను నియమించాలని, అసెంబ్లీ ఇన్‌ఛార్జులు నియోజకవర్గాల్లోనే ఉంటూ ఒక్క ఓటు కూడా అక్రమంగా తొలగించకుండా చూడాలని ఈ విషయంలో పీసీసీ మాజీ అధ్యక్షుల సలహాలు తీసుకోవాలని సూచించారు.

హైదరాబాద్ నగరం పరిధిలో పార్టీని బలోపేతం చేయడంపై సీఎం ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలకు హైదరాబాద్ పరిధిలోని నియోజకవర్గాల బాధ్యతలు అప్పగించాలని ఇక్కడి 15 నియోజకవర్గాలవారీగా 'సర్'పై ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. మహిళా కాంగ్రెస్ తరఫున క్లస్టర్ల వారీగా భేటీలు జరగాలన్నారు. ప్రతిపక్షాల వ్యూహాలను తిప్పికొడుతూ, వచ్చే ఎన్నికల నాటికి పార్టీని తిరుగులేని శక్తిగా మార్చడమే లక్ష్యంగా నాయకులంతా కదలాలని సీఎం దిశా నిర్దేశం చేశారు.

# బీఆర్ఎస్‌కు రేవంత్ సవాల్

మొదటి పేజీ తరువాయి

**తెలంగాణ కోసం మోడీ ఆ పని చేయలేరా?** జల వివాదాలను రాష్ట్రాలు సమన్వయంతో పరిష్కరించుకోవాలని మోడీ చెప్పారు. కానీ తుమ్మిడిహట్టి కోసం కలిసి మాట్లాడటానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి అపాయింట్మెంట్ కోరినా స్పందించడంచడం లేదన్నారు. పోలవరం కోసం 7 మండలాలు ఇచ్చిన మోడీ తెలంగాణ కోసం మహారాష్ట్ర నుంచి అనుమతులు ఇప్పించలేరా అన్నారు. అధికారంలో ఉండగా బీఆర్ఎస్ దోచుకుందని సీఎం ఆరోపించారు. స్టోన్ క్రషర్ల దగ్గర 50 లక్షలు వసూలు చేశారని ఇదుల కుంట చెర్వు గురించి ఎందుకు హరీశ్ రావు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. గ్లోబరీనా సంస్థ కేటీఆర్ బినామీ సంస్థ అని ఆరోపించారు.

**ఎన్టీఆర్ విగ్రహం.. జీహెచ్ఎంసీ ఎన్నికలపై..** ఎన్టీఆర్ విగ్రహం విషయంలో జరుగుతున్న చర్చపై సీఎం స్పందించారు. పువ్వాడ అజయ్ ఖమ్మంలో ఎన్టీఆర్ విగ్రహం పెట్టలేదా అని సీఎం ప్రశ్నించారు. కమ్మ సంఘానికి కేసీఆర్ 10 ఎకరాలు ఇవ్వలేదా? అని నిలదీశారు. పొట్టి శ్రీరాములు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టిందే నేను అన్నారు. ఎన్టీఆర్?ను కులం ప్రాంతంతో పోల్చడం బుద్ధి లేని తనం అన్నారు. ఆంధ్రలో తెలంగాణ వాళ్ల విగ్రహాలు ఎందుకు పెట్టడం లేదని అక్కడ పార్టీ పెట్టిన కేసీఆర్ అడగలేదు కదా అన్నారు. వివాదాలు, సెంటిమెంట్?తో రాజకీయాలు చేయాలని నేను అనుకోవడం లేదని నా దృష్టి అంతా అభివృద్ధి పైనే ఉందన్నారు. జీహెచ్?ఎంసీ ఎన్నికకు తొందర లేదన్నారు.

# తెలంగాణ డీఈఈసెట్-2026 ఫలితాలు విడుదల.. వెబ్ ఆప్షన్ల తేదీలపై కీలక అప్ డేట్




న్యూస్ డెస్క్, తెలుగు గళం న్యూస్, మే 30: తెలంగాణ డీఈఈసెట్-2026 ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. అభ్యర్థులు తమ ర్యాంక్ కార్డులను హాల్ టికెట్ నంబర్ ఎంటర్ చేసి అభ్యర్థులు తమ ర్యాంక్ కార్డులను అధికారిక వెబ్‌సైట్ https://deecet.cdse.telangana.gov.in ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. 6 జూన్ 2026 నుండి 8 జూన్ 2026 వరకు అభ్యర్థులు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చని అధికారులు తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష ఆధారంగా డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డీఈఎల్ఈడీ), డిప్లొమా ఇన్ ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్(డీపీఎస్ఈ) కోర్సుల్లో ప్రవేశాలు పొందవచ్చు. D.El.Ed, D.P.S.E కోర్సుల్లో ప్రవేశాల కొరకు 27 ఫిబ్రవరి 2026న నోటిఫికేషన్ విడుదల కాగా ఇందుకు సంబంధించిన ఆన్‌లైన్ పరీక్షను 21 మే 2026 న నిర్వహించారు. మొత్తం 25,054 మంది పరీక్ష రాయగా 21,137 మంది అర్హత సాధించి 84.36 శాతం ఉత్తీర్ణత నమోదు కావడం విశేషం.

# నిరాడంబరంగా డీకే శివకుమార్ ప్రమాణ స్వీకారం

మొదటి పేజీ తరువాయి



ఈ మేరకు శనివారం బెంగళూరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ అధికారికంగా ప్రకటించారు. ఇటీవలే ముఖ్యమంత్రి పదవికి సిద్ధరామయ్య రాజీనామా చేయడంతో, అధిష్ఠానం ఆదేశాల మేరకు డీకే శివకుమార్ బాధ్యతలను చేపట్టబోతున్నారు. బెంగళూరులోని లోక్‌భవన్‌లో ఉన్న గ్లాస్ హౌస్‌లో జూన్ 3వ తేదీన ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం అత్యంత నిరాడంబరంగా జరగనుందని జీసీ చంద్రశేఖర్ తెలిపారు. తొలుత రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అభిమానులు, కార్యకర్తల కోసం భారీ ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని భావించినప్పటికీ, నగరంలో ట్రాఫిక్ సమస్యలు, ఇంధన సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని ఆ నిర్ణయాన్ని మార్చుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఆర్భాటాలకు పోకుండా కేవలం సేవా స్ఫూర్తి ప్రతిబింబించేలా ఈ వేడుకను సరళంగా నిర్వహించనున్నట్లు పార్టీ స్పష్టం చేసింది. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బెంగళూరుకు తరలివచ్చి ప్రజలకు, ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించవద్దని చంద్రశేఖర్ పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం డీకే శివకుమార్ స్వయంగా రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో పర్యటించి ప్రజల, కార్యకర్తల ఆశీస్సులు తీసుకుంటారని ఆయన వెల్లడించారు. శివకుమార్‌తో పాటు మరికొందరు మంత్రులు కూడా అదే రోజున ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాల సమాచారం. ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, ప్రియాంక గాంధీతో పాటు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కేరళం సీఎం సతీశన్, సహా కాంగ్రెస్ పెద్దలు హాజరు కానున్నారు.

# మరోసారి కలకలం.. రూ. 500 నోట్లే టార్గెట్..!



న్యూస్ డెస్క్, (తెలుగు గళం న్యూస్, మే 30: దేశంలో నకిలీ నోట్ల చలామణి మళ్లీ కలకలం రేపుతున్నది. మార్కెట్లో దొంగనోట్ల చలామణి గణనీయంగా పెరిగినట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన తాజా వార్షిక నివేదికలో వెల్లడించింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకింగ్ వ్యవస్థలో గుర్తించిన నకిలీ నోట్ల సంఖ్య గత ఏడాదితో పోలిస్తే 5.7 శాతం పెరిగింది. గడిచిన ఏడాది కాలంలో దేశవ్యాప్తంగా బ్యాంకులు, ఆర్‌బీఐ కలిసి మొత్తం 2,29,746 నకిలీ నోట్లను గుర్తించాయి. ఇందులో షాకింగ్ నిజం ఏంటంటే.. పట్టుబడిన వాటిలో అత్యధికంగా రూ.500 నకిలీ నోట్లే ఉండటం గమనార్హం. నల్లధనం, నకిలీ నోట్లకు అడ్డుకట్ట వేసేందుకు 2016 లో కేంద్ర ప్రభుత్వం నోట్ల రద్దు చేపట్టిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో పాత రూ.500, రూ.1000 నోట్లను రద్దు చేసి, అత్యాధునిక సెక్యూరిటీ ఫీచర్లతో కొత్త రూ.500 నోట్లను తీసుకొచ్చారు. ఆ తర్వాత రూ.2,000 నోట్లను కూడా దశలవారీగా ఉపసంహరించుకోవడంతో.. ప్రస్తుతం మార్కెట్ లావాదేవీలకు రూ.500 నోటే వెన్నెముకగా మారింది. దీన్ని ఆసరాగా చేసుకుంటున్న కేటుగాళ్లు రూ.500 నోట్లనే ఎక్కువగా నకిలీలు చేస్తున్నారు.

ఆర్‌బీఐ నివేదిక ప్రకారం.. రూ.500 ఫేక్ నోట్ల గుర్తింపు ఏకంగా 20.5 శాతం పెరిగి.. రికార్డు స్థాయిలో పట్టుబడ్డాయి. అంటే దొరికిన మొత్తం దొంగనోట్లలో సగానికి (1,41,907 నోట్లు) పైగా ఇవే ఉన్నాయి. ఈ నివేదికలో మరో విచిత్రమైన విషయం వెలుగు చూసింది. పెద్ద నోట్ల తో పాటు చిన్న నోటయిన రూ.20 నకిలీ నోట్ల గుర్తింపు కూడా ఏకంగా 47.4 శాతం పెరిగింది. అయితే రూ.200, రూ.100, రూ.50 నోట్ల నకిలీల గుర్తింపు గత ఏడాదితో పోలిస్తే కొంత తగ్గింది. ఇక మార్కెట్ నుండి ఉపసంహరించుకున్న రూ.2,000 నకిలీ నోట్ల సంఖ్య భారీగా తగ్గి కేవలం 824 నోట్లు మాత్రమే దొరికాయి. మార్కెట్లోకి వస్తున్న ఈ దొంగనోట్లలో సింహభాగం బ్యాంకులే గుర్తిస్తున్నట్లు ఆర్‌బీఐ తెలిపింది. మొత్తం దొరికిన నోట్లలో 97.6 శాతం (2,24,334 నోట్లను) వివిధ కమర్షియల్ బ్యాంకులు గుర్తించగా.. ఆర్‌బీఐ నేరుగా 2.4 శాతం (5,412 నోట్లను) గుర్తించింది. ఇందులో

# తెలంగాణ పాలిటిక్స్‌లో హాట్ టాపిక్ మంత్రి పదవిపై స్పీకర్ గడ్డం ప్రసాద్ గురి..!

మొదటి పేజీ తరువాయి



దీంతో ఆయన సన్నిహితులు ఆవేదన చెందుతున్నారు. మొదటి నుంచీ కాంగ్రెస్‌లో ఉన్న తమ నేతకు మంత్రి పదవి ఇవ్వకుండా, పార్టీలు మారిన లీడర్లకు ప్రయారిటీ ఇచ్చారంటూ పెదవి విరుస్తున్నారు.

అన్ని సమస్యలకు చెక్..

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేదు. మంత్రి పదవి కోసం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే రెడ్డి సామాజిక వర్గానికి ఎక్కువ ప్రయారిటీ ఇస్తున్నారనే విమర్శలు ఉండటంతో వారిద్దరికి ఛాన్స్ లేదని ప్రచారం ఉంది. అందుకని అదే జిల్లాకు చెందిన గడ్డం ప్రసాద్‌ను కేబినెట్‌లోకి తీసుకుంటే, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు ప్రయారిటీ ఇవ్వడంతో పాటు సామాజిక సమీకరణ సమస్యకు కూడా చెక్ పెట్టొచ్చనే ఆలోచనలో హైకమాండ్ ఉన్నట్లు టాక్ ఉంది. అయితే, ప్రసాద్‌ను కేబినెట్‌లోకి తీసుకుంటే, స్పీకర్ పదవి ఎవరికి ఇవ్వాలనే అంశంపై అధిష్టానం రాష్ట్రంలోని కీలక నేతలతో చర్చించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది.

రాజకీయ భేటీ కాదు : స్పీకర్ సన్నిహితులు

ఢిల్లీలో రాహుల్‌ను కలవడంపై జరుగుతున్న చర్చకు సంబంధించి స్పీకర్ గడ్డం ప్రసాద్ సన్నిహితులు స్పందిస్తూ 'మర్యాద పూర్వకంగానే రాహుల్‌ను కలిశారు. రాజకీయాలు చర్చించలేదు. డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతులు వికారాబాద్‌లో జరిగినప్పుడు రాహుల్ చీఫ్ గెస్ట్‌గా వచ్చారు. ఆ సమయంలో ఢిల్లీకి వచ్చి కలవాలని రాహుల్ చెప్పారు. అందుకే ప్రసాద్ అన్న ఢిల్లీలో రాహుల్‌ను కలిశారు' అని వివరించారు.

# తిరుమలలో భక్తుల దుస్థితిపై డాక్టర్ సీపాన గుణవతి ఆవేదన

## భక్తుల భద్రత, సౌకర్యాలపై ప్రభుత్వం -- టీటీడీ తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్

తెలుగు గళం న్యూస్ తిరుమల, మే 30

ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ఆధ్యాత్మిక క్షేత్రం తిరుమలలో శ్రీవేంకటేశ్వర స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అఖిల భారత బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర మహిళా కన్వీనర్, సంఘసేవకురాలు డాక్టర్ సీపాన గుణవతి ఆందోళన వ్యక్తం చేశారు.ఇటీవల సాధారణ భక్తురాలిగా తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లిన సందర్భంగా భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించినట్లు ఆమె తెలిపారు. దర్శనం కోసం గంటల తరబడి క్యూ కాంప్లెక్స్‌లలో వేచి ఉండాల్సి రావడం వల్ల మహిళలు, వృద్ధులు, చిన్నారులు తీవ్ర అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు.మండుతున్న ఎండల్లో సుమారు 18 గంటలపాటు టికెట్ కోసం వేచి ఉండి, అనంతరం మరో నాలుగు గంటలపాటు రీ-ఎంట్రీ ద్వారా దర్శనం చేసుకోవాల్సి రావడం వల్ల భక్తులు మొత్తం 22 గంటలకు పైగా క్యూలైన్లలో గడపాల్సిన పరిస్థితి నెలకొనడం అమానుషమని ఆమె విమర్శించారు. 42 డిగ్రీల వరకు నమోదవుతున్న ఉష్ణోగ్రతల మధ్య చిన్నారులకు పాలు, వృద్ధులకు అవసరమైన సౌకర్యాలు, సాధారణ భక్తులకు తాగునీరు వంటి కనీస అవసరాలను కూడా సమర్థవంతంగా అందించడంలో ఆలయ యంత్రాంగం విఫలమైందని ఆరోపించారు.

కిలోమీటర్ల మేర విస్తరించిన క్యూ లైన్లలో భక్తులను క్రమబద్ధంగా నిర్వహించేందుకు తగిన సిబ్బంది, వాలంటీర్లు లేకపోవడం పరిస్థితిని మరింత దిగజార్చిందన్నారు. భక్తుల వద్ద నుంచి మొబైల్ ఫోన్లు తీసుకుని, అత్యవసర పరిస్థితుల్లో ఎమర్జెన్సీ నంబర్లకు ఫోన్ చేయాలని సూచిస్తూ బోర్డులు ఏర్పాటు చేయడం విచిత్రంగా ఉందని వ్యాఖ్యానించారు. మొబైల్ ఫోన్లు లేని పరిస్థితిలో భక్తులు అత్యవసర సేవలను ఎలా వినియోగించగలరని ప్రశ్నించారు. క్యూలైన్లలో ఏర్పాటు చేసిన అత్యవసర ద్వారాల వద్ద కూడా తగిన సిబ్బంది లేకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆమె అన్నారు. రద్దీ కారణంగా భక్తులు ఒకరినొకరు తోసుకుంటూ తొక్కిసలాటలకు గురవుతున్నా పరిస్థితిని అదుపులో పెట్టేందుకు సమర్థవంతమైన చర్యలు కనిపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. "భక్తులకు అన్నప్రసాదం అందించడం మాత్రమే కాకుండా, వారి ప్రాణ భద్రత, గౌరవం, కనీస సౌకర్యాలు కల్పించడం కూడా అత్యంత ముఖ్యమైన బాధ్యత.భక్తులు సురక్షితంగా ఉన్నారా లేదా అన్నదానిపై ప్రభుత్వం, టీటీడీ పాలకమండలి ప్రత్యేక దృష్టి సారించాలి" అని డాక్టర్ గుణవతి స్పష్టం చేశారు.తిరుమల వంటి అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన ఆధ్యాత్మిక కేంద్రంలో భక్తులు అవమానకర పరిస్థితులను ఎదుర్కోవడం మానవ హక్కులు, బాలల హక్కుల ఉల్లంఘనతో సమానమని ఆమె పేర్కొన్నారు. భక్తుల సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకుని ఆలయ పరిపాలనలో సమూల మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుత పాలకమండలి పనితీరుపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర సమీక్ష నిర్వహించాలని, భక్తుల భద్రత, సంక్షేమం, మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యం ఇచ్చే విధంగా కొత్త విధానాలు అమలు చేయాలని ఆమె కోరారు.అలాగే తిరుమలలో భక్తుల భద్రత, సౌకర్యాల అంశాలపై జాతీయ మానవ హక్కుల కమిషన్ ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు."నేను స్వయంగా సాధారణ



భక్తురాలిగా గంటల తరబడి క్యూలైన్లలో నిలబడి భక్తుల బాధలను చూశాను. భక్తులు హరినామ స్మరణ కంటే తమ కష్టాలను వ్యక్తం చేసుకునే పరిస్థితి నెలకొనడం అత్యంత విచారకరం. ఈ పరిస్థితి వెంటనే మారాలి" అని డాక్టర్ గుణవతి భావోద్వేగంతో పేర్కొన్నారు. తిరుమల కేవలం ఒక ఆలయం మాత్రమే కాదని, కోట్లాది మంది హిందువుల విశ్వాసానికి ప్రతీక అని ఆమె తెలిపారు. అలాంటి పవిత్ర క్షేత్రానికి వచ్చే ప్రతి భక్తుడి ప్రాణ భద్రత, గౌరవం, సౌకర్యాలు కాపాడటం ప్రభుత్వం, టీటీడీ యంత్రాంగం మరియు ఆలయ నిర్వాహకుల అత్యున్నత బాధ్యత అని స్పష్టం చేశారు. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ కూడా తిరుమల ఆలయ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేసి పాలకమండలి, అధికారుల పనితీరును సమీక్షించి భక్తుల సంక్షేమానికి ప్రాధాన్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని డాక్టర్ సీపాన గుణవతి డిమాండ్ చేశారు.

# వేసవిలో అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



తెలుగు గళం న్యూస్ తిరుమల, మే 30

స్థానిక ఎన్పిడిసీఎల్ సబ్ డివిజన్ కార్యాలయం ఆవరణలో 99 రోజుల ప్రజాపాలన కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా విద్యుత్ శాఖ మరియు అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో వేసవిలో సంభవించే అగ్ని ప్రమాదాల నివారణ, ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కార్యక్రమాన్ని సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ ఇంజనీర్ సాధన మాట్లాడుతూ, వేసవి కాలంలో ఆకస్మిక అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, అందువల్ల సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఒకవేళ దురదృష్టవశాత్తు అగ్ని ప్రమాదం సంభవిస్తే వెంటనే స్పందించి మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నించాలన్నారు. ప్రతి కర్మాగారం, కార్యాలయం మరియు ప్రజా స్థలాల్లో భద్రతా చర్యల్లో భాగంగా అగ్నిమాపక పరికరాలు, ఎయిర్ సిలిండర్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. అగ్ని ప్రమాదం తీవ్రంగా ఉన్నప్పుడు వెంటనే అగ్నిమాపక శాఖ 101 నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. అలాగే విద్యుత్ సంబంధిత ప్రమాదాలు, లోపాలు గమనించిన వెంటనే విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్ 1912కు ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ సిబ్బందితో పాటు విద్యుత్ శాఖ సిబ్బంది, లైన్మెన్ బైరోజు రమేష్, ఆర్టిజన్ గ్రేడ్-1 అల్లావుల రాము, రాజయ్య, అరుణ, స్నేహలత తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో అగ్ని ప్రమాదాల సమయంలో అనుసరించాల్సిన జాగ్రత్తలు, భద్రతా చర్యలపై సిబ్బందికి ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించారు.

# ముషీరాబాద్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అవగాహన సమావేశం





తెలుగు గళం న్యూస్ హైదరాబాద్, మే 30

ముషీరాబాద్ నియోజకవర్గంలో నిర్వహించిన "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్" అవగాహన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నగేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఓటరు జాబితాల ప్రత్యేక సవరణ ప్రక్రియపై పార్టీ శ్రేణులకు అవగాహన కల్పించారు. ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు మరియు ఇతర వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలని, అర్హులైన ప్రతి ఓటరు తమ హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని నాయకులు సూచించారు. సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొని ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు మరియు తొలగింపుల ప్రక్రియపై చర్చించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఓటరు చైతన్యవంతంగా ఉండాలని సమావేశంలో పిలుపునిచ్చారు.

# సత్తుపల్లి సమస్యలపై కలెక్టర్‌తో ఎమ్మెల్యే రాగమయి చర్చ

సత్తుపల్లి, ఆర్ సి, మే 30(తెలుగుగళం) న్యూస్: ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో శనివారం ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.ను శనివారం సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల కల్పన, తాగునీరు, రహదారులు, విద్యుత్, వ్యవసాయ రంగానికి సంబంధించిన అంశాలపై కలెక్టర్‌తో విస్తృతంగా చర్చించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కోరారు. నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.అనంతరం కలెక్టర్ దివాకర టి.ఎస్. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ సమావేశం సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడుతుందని స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# హమాలీ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

## ఎం. సాయిబాబు





తెలుగు గళం న్యూస్ జనగామ, మే 30

తెలంగాణ రాష్ట్రంలోని హమాలీ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక వెల్ఫేర్ బోర్డును ప్రభుత్వం తక్షణమే ఏర్పాటు చేయాలని సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం. సాయిబాబు డిమాండ్ చేశారు. తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర 4వ మహాసభ శనివారం జనగామ పట్టణంలోని గ్లోరీ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా, ఉత్తేజపూరిత వాతావరణంలో నిర్వహించారు.అమరజీవి బొట్ల శ్రీనివాస్ ప్రాంగణం, ఎర్ర శ్రీకాంత్ నగర్ పేరుతో జరిగిన ఈ మహాసభకు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో హమాలీ కార్మికులు, ప్రతినిధులు హాజరయ్యారు. కార్యక్రమానికి ముందు మద్ది సత్యం జెండా ఆవిష్కరించగా, భూక్య శ్రీనివాస్, రాపర్తి రాజు, సత్యం అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎం. సాయిబాబు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది హమాలీ కార్మికులు అసంఘటిత రంగంలో పనిచేస్తూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వారికి గుర్తింపు కార్డులు, ప్రమాద బీమా, ఆరోగ్య బీమా, వృద్ధాప్య పెన్షన్, గృహ వసతి, పిల్లల విద్యా సహాయం వంటి సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రత్యేక వెల్ఫేర్ బోర్డు అవసరమని పేర్కొన్నారు. మార్కెట్ యార్డులు, గోదాములు, రవాణా రంగాల్లో పనిచేస్తున్న హమాలీలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కీలక సేవలు అందిస్తున్నప్పటికీ, వారికి కనీస సంక్షేమ సౌకర్యాలు కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మిక చట్టాలను కఠినంగా అమలు చేసి కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.హమాలీల నమోదు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు ఈ-శ్రమ్ మరియు ఇతర సామాజిక భద్రతా పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని మహాసభ డిమాండ్ చేసింది. అలాగే మార్కెట్ యార్డులు, గోదాములు, లోడింగ్-అన్‌లోడింగ్ కేంద్రాల్లో పనిచేసే కార్మికులకు రక్షణ పరికరాలు, తాగునీరు, విశ్రాంతి గదులు, మరుగుదొడ్లు వంటి ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని కోరింది. పని సమయంలో ప్రమాదాలకు గురైన హమాలీలకు తక్షణ నష్టపరిహారం అందించే విధానాన్ని అమలు చేయాలని, కాంట్రాక్టర్లు మరియు మధ్యవర్తుల దోపిడీని అరికట్టి కనీస వేతనాల చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని తీర్మానించింది. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తోందని తెలిపారు. తెలంగాణలో హమాలీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరు రాములు, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శులు కాసు మాధవి, పుప్పాల శ్రీకాంత్, పాలడుగు సుధాకర్, రాష్ట్ర నాయకులు యాటల సోమన్న, సీఐటీయూ జిల్లా కార్యదర్శి సుంచు విజయేందర్, వివిధ జిల్లాల నాయకులు గుమ్మడి రాజు, నరేష్, దాసరి పాండు, బొట్ల చక్రపాణి, ఆరూరి కుమార్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి భూక్య చందునాయక్, మత్స్యకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మునిగేల రమేష్, సీఐటీయూ నాయకులు అన్నెబోయిన రాజు, బైరగోని బాలరాజు, చిట్యాల సోమన్న, బూడిది ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దసగోని సుమ, ప్రజాసంఘాల నాయకులు దూసరి నాగరాజు, కచ్చగాళ్ల వెంకటేష్, చిర్ర శ్రీను, పొదల నాగరాజు తదితరులు పాల్గొన్నారు. మహాసభలో హమాలీ కార్మికుల సంక్షేమం, కార్మిక హక్కుల పరిరక్షణ, సామాజిక భద్రతా పథకాల అమలు, రైతు-కార్మిక ఐక్యత బలోపేతం తదితర అంశాలపై పలు కీలక తీర్మానాలను ఆమోదించారు.

# అంగన్వాడీల్లోనే పిల్లకు పౌష్టిక ఆహారం..

## - ఆత్మకూరు తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి

తెలుగు గళం న్యూస్ , ఆత్మకూరు మే 31:

ఆత్మకూరు : అంగన్వాడీ కేంద్రాల్లోనే పిల్లలకు పౌష్టిక ఆహారం అందుతుందని ఆత్మకూరు తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి అన్నారు.శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో నిర్వహించిన అమ్మమాట అంగన్వాడీ బాట కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు అంగన్వాడీల్లో పిల్లలకు విద్యతో పాటు పౌష్టిక ఆహారం అందుతుందని అన్నారు.మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న పిల్లలను అంగన్వాడీ లో చేర్పించాలని తల్లితండ్రులను కోరారు.ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పిల్లల ఎదుగుదలకు అంగన్వాడీలు ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. ఆత్మకూరు సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లో అంగన్వాడీల్లో అనేక వసతులతో పాటు, నాణ్యమైన పౌష్టికాహారం అందించడంతోపాటు, నూతన భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు.గర్భిణీలు, బాలింతలు, పిల్లలు అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పిల్లలకు ధ్రువపత్రాలు, స్కూల్ యూనిఫామ్స్, అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతి, ఉపసర్పంచ్ బయ్య పైడి, వార్డు సభ్యులు కుమారస్వామి, రవి, సందీప్, కార్యదర్శి శ్వేత, అంగన్వాడి టీచర్లు పెరుమాండ్ల దేవమ్మ, పుష్పనిల, పద్మ, కరుణ, వాణి, శ్రీవిద్య, తదితరులు పాల్గొన్నారు



## సైబరాబాద్‌లో మహిళల భద్రతకు కఠిన నిఘా



సైబరాబాద్: తెలుగు గళం న్యూస్, మే 30: సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో మహిళలు, చిన్నారుల భద్రతకు పోలీసులు చేపడుతున్న చర్యలు ఫలితాలను ఇస్తున్నాయి. మే 23 నుంచి 30 వరకు SHE Teams నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో 104 డీకాయ్ ఆపరేషన్లు చేపట్టి, బహిరంగ ప్రదేశాల్లో అసభ్యకరంగా ప్రవర్తిస్తూ మహిళలను వేధిస్తున్న 29 మందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మరో 37 మందిపై పెటీ కేసులు నమోదు చేసి, మిగిలిన వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు.

అదే సమయంలో మహిళల నుంచి వివిధ మార్గాల్లో వచ్చిన 20 ఫిర్యాదులను స్వీకరించి తక్షణ చర్యలు చేపట్టారు. మహిళలు, చిన్నారుల అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించిన యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (AHTU) ఒక పీటా కేసును ఛేదించి నలుగురు బాధితులను రక్షించడంతో పాటు ఒక నిందితుడిని అదుపులోకి తీసుకుంది.

కుటుంబ కలహాల పరిష్కారంలోనూ సైబరాబాద్ పోలీసులు కీలక పాత్ర పోషించారు. ఫ్యామిలీ కౌన్సెలింగ్, CDEW కేంద్రాల ద్వారా భార్యాభర్తల మధ్య తలెత్తిన వివాదాలను పరిష్కరిస్తూ 39 కుటుంబాలను మళ్లీ ఒక్కటి చేశారు.

అవగాహన కార్యక్రమాలకూ పెద్దపీట వేస్తూ SHE Teams, AHTU సంయుక్తంగా కమిషనరేట్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాయి. మొత్తం 1,844 మందికి మానవ అక్రమ రవాణా, చిన్నారుల భద్రత, ఈవ్‌టీజింగ్, సోషల్ మీడియా వేధింపులు, సైబర్ బులీయింగ్, సైబర్ మోసాలు, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, స్టాకింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మహిళా హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, డయల్-100, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 సేవల ప్రాధాన్యతను వివరించారు.

ఇదే క్రమంలో చిన్నారుల్లో భద్రతా అవగాహన పెంపొందించేందుకు సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (SCSC), థామ్సన్ రాయిటర్స్ సంస్థతో కలిసి "బ్రింగ్ యువర్ చైల్డ్ టు వర్క్" కార్యక్రమాన్ని నిర్వహించింది.

## "కడుపు నింపే సేవా యజ్ఞం..
## 186 వారాలుగా 'హోప్' విజయ ప్రయాణం!"

- వరుసగా 186వ వారం అన్నదానం- స్వయంగా వడ్డించిన చైర్మన్ విజయ్ కుమార్ - విజయ ప్రయాణం



శేరిలింగంపల్లి: తెలుగు గళం న్యూస్, మే 30: సమాజం పట్ల బాధ్యతతో, సేవాభావంతో హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ చేపడుతున్న అన్నదాన కార్యక్రమం స్థానికుల మన్ననలు పొందుతోంది. హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి వారం నిర్వహిస్తున్న అన్నదానంలో భాగంగా శనివారం 186వ వారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ స్వయంగా ప్రజలకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి భోజనం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఇది చాలా అరుదైన విషయమని పేర్కొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా హోప్ సభ్యులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారని, ఏ లోటూ రాకుండా చూసుకుంటున్నారని వివరించారు.

అన్నదానంతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న హోప్ ఫౌండేషన్ చైర్మన్‌తో పాటు సభ్యులను స్థానిక ప్రజలు ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో

## అమీన్‌పూర్‌లో అభివృద్ధి పనులపై కమిషనర్ ఫీల్డ్ విజిట్

### రోడ్లు, యూజీడీ, చెరువు పనులపై నారాయణ్ అమిత్ సీరియస్ సమీక్ష

అమీన్‌పూర్, తెలుగు గళం న్యూస్, మే 30: అమీన్‌పూర్ సర్కిల్‌లో కొనసాగుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పలు ప్రాంతాల్లో పర్యటించిన ఆయన పనుల నాణ్యత, పురోగతిపై ఆరా తీశారు.



సృజన లక్ష్మీనగర్, నర్రెగూడెం, బృందావన్ టీచర్స్ కాలనీలలో జరుగుతున్న రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కమిషనర్, పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. పిషక్‌బౌలి చెరువు వద్ద చేపడుతున్న బండ్ అభివృద్ధి, ఫెన్సింగ్ పనులను కూడా తనిఖీ చేసి చెరువు పరిరక్షణకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని సూచించారు.

సృజన లక్ష్మీనగర్ ఫేజ్-3లో స్టార్మ్ వాటర్ డ్రెయిన్ అవుట్‌లెట్ సమస్యలను పరిశీలించిన నారాయణ్ అమిత్, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి నిల్వలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. బృందావన్ టీచర్స్ కాలనీలో యూజీడీ పనులు, పాత అమీన్‌పూర్‌లో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అవుట్‌లెట్ సమస్యలపై కూడా సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల్లో జాప్యానికి తావులేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.

# పనితీరును బట్టి ర్యాంకులు: బెటాలియన్ దళాధిపతి అంజయ్య

# పాలీసెట్ స్టేట్ ఫస్ట్ ర్యాంకర్ అర్ఫాజ్ అలీకి ఘన సన్మానం

సత్తుపల్లి,ఆర్ సి,మే 30(తెలుగుగళం) న్యూస్:

ర్యాంకుల కోసం మాత్రమే కాకుండా, విద్యార్థుల కృషి, అంకితభావం, క్రమశిక్షణ మరియు పనితీరు ఆధారంగానే అత్యుత్తమ ఫలితాలు సాధ్యమవుతాయని 15వ పోలీస్ బెటాలియన్ దళాధిపతి అంజయ్య తెలిపారు. ఇటీవల విడుదలైన తెలంగాణ పాలీసెట్--2026 ఫలితాలలో సత్తుపల్లికి చెందిన విశ్వశాంతి విద్యాలయం విద్యార్థి ఎం.డి. అర్ఫాజ్ అలీ 120కి 120 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంక్ పొందిన సందర్భంగా, గంగారం 15వ పోలీస్ బెటాలియన్‌లో ప్రత్యేక అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్ఫాజ్ అలీతో పాటు ఆయన తండ్రి అఫ్జల్, విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావులను శాలువాలు, జ్ఞాపికలు మరియు పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దళాధిపతి అంజయ్య మాట్లాడుతూ, అర్ఫాజ్ ప్రతిభను కొద్ది నెలల క్రితమే గుర్తించి అభినందించడం జరిగిందని తెలిపారు. జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి వినయం, విలువలు, అంకితభావం మరియు కఠోర శ్రమ అత్యంత అవసరమని పేర్కొన్నారు. విద్యార్థుల విజయాల్లో ఉపాధ్యాయుల ప్రోత్సాహం, తల్లిదండ్రుల సహకారం కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. విద్య భవిష్యత్తుకు బలమైన పునాది అని పేర్కొంటూ, ప్రతి విద్యార్థి స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అధికారులు వెంకట గోపాల్, ఉదయ్ కుమార్ తదితరులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# నిరంతర శ్రమతో లక్ష్యాలు సాధన సుసాధ్యం: చలమాల సాంబయ్య

- స్కిల్డ్ లేకుంటే నేటి మార్కెట్ లో ఓటమే"
- భద్రాచలానికి బదిలీ అయిన ఎస్ బిఐ లైఫ్ సీనియర్ మేనేజర్"
- సత్కరించిన అడ్వైజర్స్"



సత్తుపల్లి,ఆర్ సి,మే 30 (తెలుగుగళం) న్యూస్: నేటి పోటీ ప్రపంచ మార్కెట్ లో నిరంతర శ్రమతో పని చేస్తే లక్ష్యాలు సాధన సుసాధ్యం అవుతుందని సత్తుపల్లి ఎస్ బి ఐ లైఫ్ బ్రాంచ్ సీనియర్ మేనేజర్ చలమాల సాంబయ్య ఇన్సూరెన్స్ అడ్వైజర్స్ కు అవగాహన కల్పించారు. శనివారం బ్రాంచ్ లోని ట్రైనింగ్ గదిలో జరిగిన అవగాహన సదస్సులో పాల్గొన్న సాంబయ్య మాట్లాడుతూ బిజినెస్ స్కిల్స్ లేకుంటే నేటి మార్కెట్ లో ఓటమి పాలవడం నూటికి నూరుశాతం కాయమని స్పష్టం చేశారు. భీమా అనేది నామిని కు భరోసా అని భీమా చేసుకుంటే ధీమాగా ఉండొచ్చన్నారు. ముగింపులో సాంబయ్య సత్తుపల్లి నుండి భద్రాచలానికి బదిలీ అయిన సందర్భంగా ఆయనకు అడ్వైజర్లు శాలువా కప్పి పూల దండ వేసి ఘనంగా సత్కరించారు. ఎక్కడకు వెళ్ళినా జీవితంలో మంచి టర్న్ ఇచ్చిన సత్తుపల్లి ను మరిచి పోనని ఎప్పుడూ సహకారంగా ఉంటానని చలమాల తెలిపారు. ఈ కార్యక్రమంలో: డెవలప్ మెంట్ అధికారి తుంగల నాగరాజు, అడ్వైజర్స్ మల్లూరు చంద్రశేఖర్, కువ్వారపు ధర్మవతి నాగేశ్వరరావు, మరికంటి నందిని, బెజవాడ సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# అవయవ రక్షణ శస్త్రచికిత్సల్లో టిఆర్ ఆర్ హాస్పిటల్‌కు విశేష విజయాలు

### ఇలిజారోవ్ పద్ధతితో 13 సెం.మీ. ఎముక పునర్నిర్మాణం -- కాలు తొలగించే పరిస్థితి నుంచి రోగికి కొత్త జీవితం





తెలుగు గళం న్యూస్, ఖమ్మం పట్టణం / మే 31, ఖమ్మం జిల్లా : క్లిష్టమైన ఎముక గాయాలు, ఇన్‌ఫెక్షన్లు మరియు ప్రమాదాల్లో అవయవ రక్షణ చికిత్సలో ఖమ్మంలోని టిఆర్ ఆర్ ఆర్థో యాక్సిడెంట్ కేర్ హాస్పిటల్ వైద్య బృందం విశేష ఫలితాలు సాధించినట్లు ప్రముఖ ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్ తెలిపారు. శనివారం ఆసుపత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేవలం ఏడాదిన్నర కాలంలోనే అనేక అరుదైన, క్లిష్టమైన ఆర్థోపెడిక్ కేసులకు విజయవంతంగా చికిత్స అందించినట్లు వెల్లడించారు. వైద్యుల వివరాల ప్రకారం, తీవ్రమైన క్రష్ ఇంజరీలతో ఎముకలు, మృదు కణజాలం దెబ్బతిన్న పలువురు రోగులకు ఇలిజారోవ్ టెక్నిక్‌లి ద్వారా అవయవ రక్షణ చికిత్స అందించారు. ఈ పద్ధతిలో ఎముక పెంపు (బోన్ రీకన్స్ట్రక్షన్) మరియు ఎముక పునర్నిర్మాణం (బోన్ రీకన్స్ట్రక్షన్) చేసి మంచి ఫలితాలు సాధించినట్లు తెలిపారు. శ్రీలత అనే మహిళకు జరిగిన తీవ్రమైన క్రష్ ఇంజరీ తర్వాత ఇలిజారోవ్ పద్ధతితో 12.2 సెంటీమీటర్ల ఎముక పెంపు చేసి అవయవాన్ని కాపాడినట్లు పేర్కొన్నారు. అలాగే ఇన్‌ఫెక్టెడ్ నాన్-యూనియన్ టిబియా సమస్యతో బాధపడుతున్న ఉదయ్‌కు 6 సెంటీమీటర్ల లింబ్ లెంగ్తెనింగ్, సురేష్‌కు 8 సెంటీమీటర్ల ఎముక పెంపు విజయవంతంగా నిర్వహించినట్లు వెల్లడించారు. అత్యంత క్లిష్టమైన కేసుగా లారీ డ్రైవర్ సోమేశ్వరరావు చికిత్సను వైద్యులు వివరించారు. రెండు కాళ్లలో తీవ్రమైన క్రష్ ఇంజరీలు, విస్తృతమైన సాఫ్ట్ టిష్యూ నష్టం కారణంగా కాలు తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడినప్పటికీ, ఇలిజారోవ్ పద్ధతి, స్కిన్ గ్రాఫ్టింగ్ మరియు దీర్ఘకాలిక పునరావాస చికిత్సల ద్వారా లి13 సెంటీమీటర్ల ఎముక పునర్నిర్మాణం చేసి అవయవాలను కాపాడగలిగినట్లు తెలిపారు. సుమారు 13 నెలల చికిత్స అనంతరం రోగి తిరిగి నడిచే స్థితికి చేరుకున్నట్లు చెప్పారు. అదే విధంగా, తీవ్రమైన వాల్గస్ డిఫార్మిటీ, ఆస్టియోఆర్థ్రైటిస్‌తో బాధపడుతున్న ప్రమీలకు టోటల్ నీ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్స నిర్వహించి సాధారణ జీవితం అందించినట్లు వివరించారు. రోడ్డు ప్రమాదాలు, దాడుల కారణంగా బహుళ ఫ్రాక్చర్లు, తలకు గాయాలతో చేరిన పలువురు రోగులకు దశలవారీ శస్త్రచికిత్సలు నిర్వహించి పూర్తిగా కోలుకునేలా చేసినట్లు తెలిపారు. ఈ విజయాలు వైద్యులు, అనస్థీషియా నిపుణులు, నర్సింగ్ సిబ్బంది, ఫిజియోథెరపిస్టులు మరియు ఇతర సిబ్బంది సమిష్టి కృషి ఫలితమని డాక్టర్ లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా అత్యాధునిక వైద్య సాంకేతికతతో ప్రజలకు నాణ్యమైన, అందుబాటు వైద్య సేవలు అందించేందుకు కృషి కొనసాగిస్తామని తెలిపారు.

# టిడిపి సీనియర్ నేత బుజ్జిబాబు హఠాత్మరణం

### అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించిన మంత్రి ఆనం, ఎమ్మెల్యే కురుగొండ్ల



నెల్లూరు జిల్లా కలువాయి తెలుగు గళం న్యూస్, మే 30:తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొల్లపనేని వెంకటేశ్వర్లు నాయుడు (బుజ్జిబాబు) హఠాత్మరణం చెందారు. శనివారం కలువాయి మండలం పర్లకొండ గ్రామంలో నిర్వహించిన ఆయన అంత్యక్రియల్లో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ పాల్గొని, బుజ్జిబాబు భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు, ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. బుజ్జిబాబు తమ ఆనం కుటుంబానికి అత్యంత ఆప్తులని, ఆయన ఆకస్మిక మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. బుజ్జిబాబు లేని లోటు ఎప్పటికీ తీర్చలేనిది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన అచంచలమైన నాయకుడిని కోల్పోవడం అత్యంత బాధాకరం అని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం బుజ్జిబాబు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ధైర్యం చెప్పారు. తమ కుటుంబం ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ.. బుజ్జిబాబు మరణం నియోజకవర్గ టిడిపికి పెద్ద దిక్కును కోల్పోవడమేనని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ అంత్యక్రియల కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆనం అనుచరులు మరియు పర్లకొండ గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని బుజ్జిబాబుకు కన్నీటి నివాళు లు అర్పించారు. గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# శ్రామికులను ఐక్యం చేయడం కోసమే సీఐటీయూ ఆవిర్భావం”

**●పాలకుల విధానాలపై పోరు చేయండి: మల్లూరు చంద్రశేఖర్ (సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి)**

**●దొందు దొందే”**





వేంసూరు,మే 30 (తెలుగు గళం) న్యూస్: ఖమ్మంజిల్లా వేంసూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట సీఐటీయూ 56 వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు.జెండా ఆవిష్కరణ చేశారు.సీఐటీయూ జిందాబాద్,కార్మికుల ఐక్యత,పోరాటాలు వర్ధిల్లాలి,జోహార్ అమరవీరులకు అంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు.ఈ సందర్భంగా పాల్గొన్న సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశంలో తమ శ్రమశక్తిని నమ్ముకొని తమ రక్తాన్ని, స్వేదాన్ని పణంగా పెట్టి దేశ జీడీపీ వృద్ధికి దోహదపడుతున్న శ్రామిక వర్గాన్ని ఐక్యం చేసి హక్కుల సాధనకు,దేశంలో కార్మిక రాజ్య స్థాపన చేయడం కోసమే 1970 మే 30 న సీఐటీయూ ఆవిర్భావం జరిగిందన్నారు.నాటి నుండి నేటి వరకు దేశంలో కార్మికులు,కర్షకులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తూ ఎన్నో విజయాలు సాధించడం జరిగిందన్నారు.అఖిలభారత స్థాయిలో అన్ని కార్మిక సంఘాలను ఒక తాటిపైకి తీసుకొచ్చి దేశ వ్యాప్త సమ్మెలు నిర్వహించిన నిర్వహిస్తున్న ఘనత సీఐటీయూ దేనని వివరించారు.తెలంగాణ రాష్ట్రంలో ఐకెపి పరిధిలో గ్రామాలలో మహిళలకు ప్రజలకు చేరువుగా ఉంటూ పని చేస్తున్న విఓఏ లు గత 12 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకుండా తాత్సారం చేయడం తగదని వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. విఓఏ లకు సీఐటీయూ అండగా ఉంటుందని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో: తుంగా నాగరాజు, లింగాల కృష్ణ, అబ్బోజు నాగమణి, సీతారత్నం, నాగలక్ష్మి, పిల్లి జ్యోతి, రమాదేవి, కిన్నెర సద్గుణ, రవికుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ప్రారంభమైన భారతదేశపు అతిపెద్ద ల్యాబ్-గ్రోన్ డైమండ్ జ్యువెలరీ స్టోర్ ‘లాడియా’ ఏడో షోరూమ్







తెలుగు గళం న్యూస్, ఖమ్మం పట్టణం / మే 31, ఖమ్మం జిల్లా : ల్యాబ్-గ్రోన్ డైమండ్ జ్యువెలరీ రంగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతున్న లాడియా సంస్థ ఖమ్మంలో తన ఏడో స్టోర్‌ను ఘనంగా ప్రారంభించింది. “డైమండ్స్ అందరికీ” అనే లక్ష్యంతో, వినూత్నత, విశ్వసనీయత మరియు కస్టమర్-ఫస్ట్ విధానంతో ముందుకు సాగుతున్న లాడియా, ల్యాబ్-గ్రోన్ డైమండ్ జ్యువెలరీ ప్రపంచాన్ని కొత్త దిశగా తీసుకెళ్తోంది. ఖమ్మంలోని ఈ నూతన స్టోర్‌ను ప్రముఖ నటి నేహా శెట్టి అట్టహాసంగా జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రారంభించారు.

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన లాడియా డైరెక్టర్ అఖిల్ వేములూరి మాట్లాడుతూ,

“ల్యాబ్-గ్రోన్ డైమండ్ రంగంలో భారత్ విశేష పురోగతి సాధించింది. ఈ రంగంలో మరిన్ని వినూత్న ఆలోచనలను అందిస్తూ ఆ అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లడానికి లాడియా కట్టుబడి ఉంది. తెలంగాణలోని ప్రముఖ జ్యువెలరీ కేంద్రం ఖమ్మంలో మా ఏడో స్టోర్‌ను ప్రారంభించడం మాకు ఎంతో ఆనందంగా ఉంది” అని తెలిపారు.

ల్యాబ్-గ్రోన్ డైమండ్లు పేరుకు తగ్గట్టుగానే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నైపుణ్యం కలిగిన శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు ప్రయోగశాలల్లో తయారు చేస్తారు. ఇవి సహజ వజ్రాల మాదిరిగానే రిఫ్రాక్టివ్ ఇండెక్స్, ఆప్టికల్ లక్షణాలను కలిగి ఉంటాయి. సహజ వజ్రాలకు ఉపయోగించే అదే కలర్, క్లారిటీ ప్రమాణాలతో వీటిని కూడా గ్రేడ్ చేస్తారు.

లాడియాలో బంగారు ఆభరణాలతో రూపొందించిన డైమండ్స్ మరియు సాలిటైర్స్ విస్తృత శ్రేణిలో అందుబాటులో ఉన్నాయి. హారాలు, వడ్డాణాలు, నెక్లెస్‌లు, గాజులు, పెండెంట్లు, బ్రేస్‌లెట్లు, చెవిపోగులు, జుంకాలు, ఉంగరాలు మరియు ప్రత్యేక ల్యాబ్-గ్రోన్ పోల్కీలు వినియోగదారులకు లభ్యమవుతాయి.

అలాగే లాడియా ప్రత్యేక కస్టమైజేషన్ సదుపాయాన్ని అందిస్తోంది. వినియోగదారులు తమకు నచ్చిన డిజైన్‌ను స్వయంగా రూపొందించుకోవచ్చు. ఆభరణం రూపకల్పన ప్రక్రియలో ప్రతి దశలో భాగస్వామ్యం కావచ్చు. అంతేకాకుండా, డైమండ్ గ్రేడింగ్‌లో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఐజిఐ (నేషనల్ గెమటాలజీ ఇనిస్ట్యూట్ ) నుంచి ధృవీకరణ పత్రాలు కూడా అందిస్తారు.

లాడియా
సంస్థ 24 క్యారెట్ల పాత బంగారంపై ఫుల్ వాల్యూ గోల్డ్ ఎక్స్చేంజ్ సదుపాయాన్ని కూడా కల్పిస్తోంది. పాత బంగారాన్ని ఇచ్చి నూతన డిజైన్ల జ్యువెలరీని పొందవచ్చు.

డైమండ్ ధరలు ప్రతి క్యారెట్‌కు రూ.24,999 (ఇఎఫ్ - వివిఎస్) నుంచి ప్రారంభమవుతాయి. విభిన్నమైన ప్రత్యేక కలెక్షన్లు వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి.

ప్రారంభోత్సవం సందర్భంగా లాడియా ప్రత్యేక ఆఫర్లను ప్రకటించింది. 2026 మే 30 నుంచి జూన్ 14 వరకు:

సాలిటైర్ డైమండ్స్‌పై ఫ్లాట్ 25% డిస్కౌంట్

డైమండ్స్ మరియు మేకింగ్ ఛార్జీలపై ఫ్లాట్ 15% డిస్కౌంట్

జీరో వేస్టేజ్ ఆఫర్

ఈ ప్రత్యేక ఆఫర్లతో ఖమ్మం ప్రజలకు అత్యుత్తమ ల్యాబ్-గ్రోన్ డైమండ్ జ్యువెలరీని మరింత అందుబాటు ధరల్లో అందించనున్నట్లు లాడియా సంస్థ వెల్లడించింది.

# భూమికి నిప్పు పెడితే భవిష్యత్తు బుగ్గే

**▸▸అవశేషాలను ఎరువుగా మార్చుకోండి**

**▸▸అవశేషాలు కాల్చడం నేరం: వానపాములు చనిపోతే భూమి చౌడే-ఏఓ జ్ఞానేశ్వర్**

తెలుగు గళం న్యూస్ పర్వతగిరి/మే 30



వరంగల్ జిల్లా:పర్వతగిరి,పంట అవశేషాలను కాల్చడం వల్ల భూమిలోని వానపాములు, సూక్ష్మజీవులు చనిపోయి భూమి ఆరోగ్యం దెబ్బతింటుందని పర్వతగిరి మండల వ్యవసాయ అధికారి టివిఆర్ఆర్ ప్రశాంత్ కుమార్ హెచ్చరించారు. పర్యావరణాన్ని కాపాడేందుకు, నేల సారాన్ని పెంచేందుకు రైతులు వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలని కోరారు.శాస్త్రీయ విశ్లేషణ:లివరి కొయ్యలు, మొక్కజొన్న చొప్ప కాల్చినప్పుడు పైకి పొగ మాత్రమే కనిపిస్తుంది కానీ భూమికి జరిగే నష్టం అపారం. కాల్చడం వల్ల అవశేషాల్లోని నత్రజని 80-90%, భాస్వరం 25%, పొటాషియం 20% వరకు గాలిలో కలిసిపోతాయి. అంటే సొమ్ము పెట్టి కొన్న ఎరువులను మనమే బూడిద చేసినట్లే. తీవ్రమైన వేడికి మట్టిని గుల్లబరిచే వానపాములు, మేలు చేసే బ్యాక్టీరియా, శిలీంద్రాలు చనిపోయి భూమి జీవం లేని చౌడు నేలగా మారే ప్రమాదం ఉంది. నిప్పు వల్ల మట్టిలోని తేమ ఆవిరై నేల గట్టిపడుతుంది. దీంతో తర్వాతి పంట వేర్లు చొచ్చుకుపోవడం కష్టమవుతుంది. కార్బన్ మోనాక్సైడ్, మీథేన్, పీఎం 2.5 వంటి విషవాయువుల వల్ల శ్వాసకోశ, కంటి జబ్బులు వస్తాయి.లిఅవశేషాలను బంగారంగా మార్చుకునే విధానాలు: 1.భూమిలోనే కలియదున్నడం: వరి కోతల తర్వాత మిగిలిన కొయ్యలను,మొక్కజొన్న అవశేషాలను రోటవేటర్ లేదా డిస్క్ హారోతో చిన్న ముక్కలుగా చేసి భూమిలో కలియదున్నాలి. దున్నిన తర్వాత కొద్దిగా నీరు పెడితే త్వరగా కుళ్ళుతాయి.2. జీవ రసాయనాల వాడకం: కలియదున్నిన అవశేషాలు 20-25 రోజుల్లోనే సేంద్రీయ ఎరువుగా మారేందుకు ‘పూసా డీకంపోజర్’ బిళ్ళలు లేదా వెస్ట్ డీకంపోజర్ ద్రావణాన్ని పొలంలో చల్లాలి.లి3. మల్చింగ్ పొరగా పరచడం:లితదుపరి పంట వేసేటప్పుడు వ్యర్థాలను వరుసల మధ్య పరిస్తే భూమిలో తేమ నిలుస్తుంది, కలుపు నివారిస్తుంది.

రైతుకు కలిగే లాభాలు: ఒక టన్ను వరి గడ్డిని భూమిలో కుళ్ళింపజేయడం వల్ల 5.5 కిలోల నత్రజని, 2.3 కిలోల భాస్వరం, 25 కిలోల పొటాషియం, కార్బన్ లభిస్తాయి. భూమిలో సేంద్రీయ కర్బనం పెరగడం వల్ల తర్వాతి పంటకు యూరియా, డీఏపీ వంటి రసాయనిక ఎరువుల మోతాదును 20-25% తగ్గించుకోవచ్చు. నేల గుల్లబారి వేర్లకు గాలి, నీరు బాగా అంది దిగుబడి పెరుగుతుంది.

నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనల ప్రకారం పంట వ్యర్థాలను కాల్చడం నేరమని, ఈ పద్ధతులతో చట్టపరమైన ఇబ్బందులు తప్పుతాయని ఏఓ జ్ఞానేశ్వర్ తెలిపారు. భూమి తల్లి లాంటిదని, దానికి అగ్నిపరీక్ష పెట్టకుండా లభించిన వ్యర్థాలను తిరిగి భూమికే అందించి “ఆరోగ్యకరమైన నేల - సుసంపన్నమైన రైతు”గాఎదగాలని సూచించారు.

# రూ.20 వేలతో ఇంటి నుంచి వెళ్లిన యువకుడు..

**□20 రోజులుగా ఆచూకీ గల్లంతు □చందానగర్ పోలీసుల గాలింపు.. సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి**



చందానగర్: తెలుగు గళం న్యూస్, మే 30: కుటుంబ సభ్యులకు చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయిన ఓ యువకుడు 20 రోజులుగా కనిపించకపోవడంతో ఆందోళన నెలకొంది. ఈ ఘటనపై చందానగర్ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదైంది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చందానగర్ వేముకుంట ప్రాంతానికి చెందిన ఎం.డి. షైబాజ్ అలీ (23) ఈ నెల 9వ తేదీ సాయంత్రం 6 గంటల సమయంలో ఇంట్లోని అల్మారాలో ఉన్న రూ.20 వేల నగదును తీసుకుని ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లిపోయాడు. అనంతరం ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితులు, పరిసర ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఎలాంటి సమాచారం లభించలేదు.

మిస్సింగ్ యువకుడు సుమారు 5 అడుగుల ఎత్తు, గుండ్రటి ముఖం, నలుపు రంగు చర్మంతో ఉంటాడు. ఇంటి నుంచి వెళ్లిన సమయంలో నలుపు రంగు దుస్తులు ధరించి ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.


ఈ మేరకు కేసు నమోదు చేసిన చందానగర్ పోలీసులు యువకుడి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. యువకుడిని ఎవరైనా గుర్తించినా లేదా అతని ఆచూకీ తెలిసినా వెంటనే చందానగర్ పోలీసులను సంప్రదించాలని కోరారు.

సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: 9059184596, 8008029073

## రాపూరు ఎంపీడీవో భవానికి ఘన సన్మానం

●పదవీ విరమణ సందర్భంగా వెలుగు కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం

●ఆమె సేవలు అమూల్యం: ఏపీఎం చంద్రశేఖర్




నెల్లూరు జిల్లా రాపూరు తెలుగు గళం న్యూస్, మే 30: నెల్లూరు జిల్లా, రాపూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి భవాని పదవీ విరమణను పురస్కరించుకుని శనివారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వెలుగు ఏపీఎం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిబ్బంది అంతా కలిసి ఎంపీడీవో భవానిని శాలువాతో ఘనంగా సత్కరించి, పూలమాలలు వేసి, జ్ఞాపికను అందజేశారు.?ఈ సందర్భంగా ఏపీఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఎంపీడీవో భవాని తన పదవీ కాలంలో రాపూరు మండల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ముఖ్యంగా వెలుగు ప్రాజెక్ట్ ద్వారా మహిళా సంఘాల బలోపేతానికి, ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేర్చడంలో క్షేత్రస్థాయి సిబ్బందికి ఆమె ఎల్లప్పుడూ సరైన దిశానిర్దేశం చేశారని గుర్తుచేసుకున్నారు. ఉన్నతాధికారులతోనూ, సిబ్బందితోనూ ఆమె ఎంతో స్నేహపూర్వకంగా ఉంటూ, ప్రభుత్వ పనులను వేగవంతంగా పూర్తి చేయించడంలో కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. అనంతరం ఎంపీడీవో భవాని మాట్లాడుతూ.. తన విధి నిర్వహణలో పూర్తి స్థాయిలో సహకరించిన ఏపీఎం చంద్రశేఖర్‌కు, వెలుగు సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో కూడా వెలుగు సిబ్బంది ఇదే ఉత్సాహంతో పనిచేసి మండల సమైక్యకు మరింత మంచి పేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. ?ఈ సన్మాన కార్యక్రమంలో వెలుగు కార్యాలయ ఏపీఎం, సీసీలు, వివోఈలు మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొని భవాని కి శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు కార్యకర్తలకు అందుబాటులో ఉండనున్న నేదురుమల్లి



ఉమ్మడి నెల్లూరు వెంకటగిరి తెలుగు గళం న్యూస్, మే 30: -నేడు అనగా 31-05-2026వతేదీ ఆదివారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని వెంకటగిరి పట్టణంలోని నేదురుమల్లి నివాసంలో వెంకటగిరి నియోజకవర్గ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు నేదురుమల్లి కుటుంభం అభిమానులకు అందుబాటులో ఉండనున్నారు అని వెంకటగిరి వైఎస్సార్ కాంగ్రెస్ కార్యాలయం నుండి ప్రకటనలో తెలిపారు.

# ఇంటింటికీ పెన్షన్ అప్‌డేషన్

**- మొబైల్ యాప్ ద్వారా ఆధార్ అథెంటికేషన్**



ఆల్విన్ కాలనీ:తెలుగు గళం న్యూస్, మే 30: ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలో పాత పెన్షన్ల ఆన్‌లైన్ అప్‌డేషన్ ప్రక్రియ వేగంగా సాగుతోంది. సిబ్బంది నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి మొబైల్ యాప్ ద్వారా ఆధార్ అథెంటికేషన్ చేస్తున్నారు. వృద్ధులు, దివ్యాంగులు కార్యాలయాలకు రాలేని పరిస్థితుల్లో ఇంటి వద్దకే సేవలు అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. పెన్షన్ ఐడీ, ఆధార్ నంబర్ నమోదు చేసి లైవ్ ఫోటో తీసిన వెంటనే అప్‌డేషన్ పూర్తవుతోంది. లబ్ధిదారులు సిబ్బందికి సహకరించి అప్‌డేషన్ చేయించుకోవాలని, ఏవైనా సందేహాలకు సమీప వార్డు కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

తెలుగు గళం
సామాన్యుల గుండె చప్పుడు జాతీయ తెలుగు దినపత్రిక
ఆదివారం,
31 మే 2026



# చేనేత కుటుంబాలను ఆదుకోవాలి



కడప జిల్లా తెలుగు గళం న్యూస్, మే 30: జమ్మలమడుగు నియోజకవర్గం నందు గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ప్రజల జీవితాలు అతలాకుతలం అయ్యాయని ముఖ్యంగా చేనేత కుటుంబాలు సర్వం కోల్పోయారని, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరనాల శివనారాయణ తెలిపారు. శనివారం నాడు మోరగుడిలో గాలి, వాన బీభత్సంలో నష్టపోయిన చేనేత కుటుంబాలను ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా శివ నారాయణ మాట్లాడుతూ.. ఎప్పుడూ లేనంత విధంగా జమ్మలమడుగులో గాలీ, వాన బీభత్సం విధ్వంసం సృష్టించింది అన్నారు. ఈ వర్షం భీభత్సం ప్రజలు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా చేనేత కార్మికుల ఇళ్లు తీవ్రంగా దెబ్బ తిన్నాయని, జీవనాధారం అయిన మగ్గాలు పూర్తిగా దెబ్బతిన్నాయని లక్షలలో ఆస్తి నష్టం జరిగిందని అన్నారు. ఇప్పుడు సర్వం కోల్పోయి రోడ్డున పడ్డారని వారిని ప్రభుత్వమే ఆదుకోవాలని అన్నారు. అధికారులు తక్షణమే నష్టపోయిన చేనేత కార్మికుల కుటుంబాలను సందర్శించి సర్వే నిర్వహించి వారికి ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందే విధంగా చూడాలని, అదేవిధంగా ప్రభుత్వం కూడా చేనేతలను ఆదుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణ, రామయ్య, బాషా, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు విన్న సీఎం చంద్రబాబు

అమరావతి తెలుగు గళం న్యూస్, మే 30: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయానికి వెళ్లారు. సమస్యలపై వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సాయం అందించారు. కార్యకర్తలను పలకరించి వారితో ఫోటోలు దిగారు. అనంతరం పార్టీ నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు.



## ఓటీపీ సదుపాయం కల్పించి కొనుగోలు పరిమితి పెంచాలని రైతుల విజ్ఞప్తి

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా తెలుగు గళం న్యూస్, మే 30: కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని జొన్నల కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ మహేందర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో జొన్నల తూకం, లోడింగ్ పనులు సజావుగా కొనసాగుతున్నాయని తెలిపారు. పత్తాదారుల్లో కొందరు గ్రామాలకు దూరంగా ఉండటంతో ఓటీపీ సదుపాయం కల్పించాలని కోరారు. అలాగే ప్రస్తుతం అమలులో ఉన్న 10 క్వింటాళ్ల కొనుగోలు పరిమితిని 20 క్వింటాళ్లకు పెంచాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. రైతుల సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# వరికొయ్యలు కాల్చొద్దు: కలెక్టర్



నల్లగొండ తెలుగు గళం న్యూస్, మే 30:వరి పంట కోసిన తర్వాత పొలం పై ఉన్న వరి కొయ్యలను కాల్చడం వల్ల అనేక దుష్పరిణామాలు సంభవిస్తాయని, అందువల్ల ఎవరు వరి కొయ్యలను తగలబెట్టవద్దని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ రైతులకు విజ్ఞప్తి చేశారు. నల్గొండ జిల్లా గిరక బావి గూడెంలో రైతులు వరి కొయ్యలను పొలంపైనే తగలబెడుతున్నారని సమాచారం రావడంతో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ లతో కలిసి అక్కడికి వెళ్లిన కలెక్టర్ వెంటనే మంటలను ఆర్పివేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ.... వరికోయ్యలు తగలబెడితే భూమి సారవంతం కోల్పోతుందని, అనంతరం దుక్కి దున్నినప్పటికీ గుల్లగా మారదని, దీనివల్ల పంట దిగుబడి తగ్గుతుందని అన్నారు. వరికొయ్యలు కాలుస్తూ పొగ ధూళితో ఇటీవల జిల్లాలో పలువురు రైతులు మృత్యువాత పడిన విషయాన్ని కూడా వారికి గుర్తు చేశారు.. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ.... ఎవరైనా ఇలా వరి కొయ్యలు తగలబెట్టడం వల్ల ప్రమాదాల సంభవిస్తే అందుకు బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేస్తామనీ హెచ్చరించారు.

# యశోద హాస్పిటల్ హైదరాబాద్ సోమాజిగూడ లో గ్యాస్టిక్ క్యాన్సర్ కు అరుదైన శాస చికిత్స



తెలుగు గళం న్యూస్, ఖమ్మం పట్టణం / మే 31, ఖమ్మం జిల్లా : యశోద మెడికల్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ డాక్టర్ లాపరోస్కోపిక్ మరియు రోబోటిక్ సర్జన్ వై శ్రీమన్నారాయణ మాట్లాడుతూ ఇటీవలే ఖమ్మం ప్రాంతానికి చెందిన ఒక పేషెంట్ పితాశయం క్యాన్సర్ తో యశోద హాస్పిటల్ ను సంప్రదిస్తే ఆమెకు లివర్ ఫంక్షన్ టెస్ట్ లు చేసి అడ్వాన్సు లాపరోస్కోపిక్ , రోబోటిక్ సర్జరీ తో అరుదైన శాస్త్ర చికిత్స అందించామని పేర్కొన్నారు . గాలి బ్లాడర్ లో ఎక్కువ రోజులు స్టోన్స్ పెట్టుకున్న ఈ సమస్య వస్తుందని అన్నారు . ఈరోజుల్లో గ్యాస్టిక్ క్యాన్సర్లు చాలా ఎక్కువగా ఉన్నాయని , సమయానికి ఆహారం తీసుకోకపోవడం వల్ల , జంక్ ఫుడ్ , సిగరెట్స్ మద్యపానం మరి కొంతమందికి వారస్వతంగా ఆడవాళ్లకు మగవాళ్లకు అందరికీ వస్తుందని తెలిపారు . వారసత్వంగా వచ్చే క్యాన్సర్లు ఈ జనరేషన్ వాళ్ళు కూడా వచ్చే అవకాశలు ఎక్కువ ఉన్నాయి . తక్కువ వయసు వాళ్లకు కూడా వస్తాయి . కొంతమంది ఫాస్టింగ్ చేసి వెయిట్ లాస్ అయ్యే వాళ్లకు మరియు ఫ్యామిలీ హిస్టరీ ఉండేవాళ్లు ఎక్కువ అవకాశలు ఉన్నాయన్నారు . వాళ్ల పేరెంట్స్ కి ఎప్పుడైతే క్యాన్సర్ వచ్చిందో టెన్ ఇయర్స్ ముందే రెగ్యులర్ గా ఫాలోఅప్ చేసుకోవాలి . 5 ఇయర్స్ కి ఒకసారి ఎండోస్కోప్ , రెగ్గర్ అల్ట్రా సౌండ్ టెస్టులు చేయించుకుని ఫాలో అప్ చేసుకుంటే సింపుల్గా కంట్రోల్ చేసుకోవచ్చు . రెగ్యులర్ గా కడుపునొప్పి , బరువు తగ్గటం , ఆకలి లేకపోవడం , వాంతులు అవ్వడం లక్షణాలు ఉంటే అడ్వాన్స్ స్టేజ్ లో ఉన్నట్టు . వెంటనే సంబంధించిన డాక్టర్ ను సంప్రదించాలని అన్నారు . పేగు సర్జరీ చేస్తే మూడు నాలుగు రోజుల్లో డిశ్చార్జ్ అవుతారు . మోస్ట్ డేంజర్ గాలి బ్లాడర్ క్యాన్సర్ . అవుట్ సైడ్ ఫుడ్ మ్యాగ్జిమం అవాయిడ్ చేయాలి . నిద్ర మంచిగుండాలి , ఎక్కువ స్ట్రెయిన్ పడొద్దు మానసిక ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా ఉండాలి . మన యశోద హాస్పిటల్ హైదరాబాద్ సోమాజిగూడ లో అడ్వాన్స్ కీమోథెరపీ , రేడియోథెరపీ మరియు అన్ని విధాల క్యాన్సర్లకు అతి తక్కువ ఖర్చుతో వైద్య సదుపాయం అందుబాటులో ఉంది అని అన్నారు . ఈ కార్యక్రమంలో వీతీ. శ్రీధర్ రావు , నాగార్జున , బాల కృష్ణ పాల్గొన్నారు .

# ఎంజీఎన్ఆర్ఈజీఏ పునరుద్ధరణకు దేశవ్యాప్త పోరాటం

**బీకేఎంయూ పిలుపు**

**వీబీజీ రామ్‌జీ రద్దు చేయాలి, నరేగాను తేవాలి**

**వెంకట్రాములు డిమాండ్**




తెలుగు గళం న్యూస్ ఒంగోలు/మే30

ఒంగోలు,యూపీఏ ప్రభుత్వ హయాంలో కోట్లాది వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో వీబీజీ రామ్‌జీ తెచ్చి కేంద్ర ప్రభుత్వం పేదల జీవితాలతో చెలగాటమాడుతోందని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు ధ్వజమెత్తారు. వెంటనే వీబీజీ రామ్‌జీని రద్దుచేసి ఎంజీఎన్ఆర్ఈజీఏను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ఒంగోలులో మూడు రోజులపాటు జరుగుతున్న భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ సమితి సమావేశాల్లో ఆయన మాట్లాడారు. జాతీయ అధ్యక్షుడు పెరిన్ స్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాల్లో వెంకట్రాములు మాట్లాడుతూ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించి అమలు జరపాలని, సంవత్సరంలో 200 రోజులు పనులు కల్పించి రోజుకు రూ.700 కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, భూమి సమస్య, సాంఘిక సమానత్వం తదితర సమస్యల పరిష్కారానికి పోరాడాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, బడుగు బలహీన వర్గాలపై, మహిళలపై జరుగుతున్న దాడులను ప్రతిఘటించాలన్నారు.

తెలంగాణలో వాగ్దానాలు గాలికి తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు వ్యవసాయ కార్మికులకు చేసిన వాగ్దానాలు రెండున్నర సంవత్సరాలైనా అమలుకు నోచుకోలేదని వెంకట్రాములు విమర్శించారు. ప్రతి వ్యవసాయ కార్మిక కుటుంబానికి సంవత్సరానికి రూ.12,000, ప్రతి మహిళకు నెలకు రూ.2,500, సామాజిక పెన్షన్లు నెలకు రూ.4,000, వికలాంగులకు రూ.6,000 పెన్షన్, చేతి వృత్తిదారులకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామన్న వాగ్దానాలు తుంగలో తొక్కబడ్డాయన్నారు.ఈ పరిస్థితుల్లో ఎన్నికల వాగ్దానాల అమలు కోసం, అర్హులైన వారందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చి పక్కా గృహాల నిర్మాణం కోసం, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ వ్యాప్తంగా వ్యవసాయ కార్మిక సంఘం పోరాటాలు నిర్వహిస్తోందని, వాటన్నింటినీ సాధించే వరకు అంకితభావంతో పోరాటాలు కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి గుల్జార్ సింగ్ గోరియా, జాతీయ నాయకులు వి.ఎస్.నిర్మల్, జానకి పాశ్వాన్, ఆవుల శేఖర్, తెలంగాణ నుండి జాతీయ సమితి సభ్యులు తాటి వెంకటేశ్వరరావు, అక్కపెల్లి బాపు, తోటపల్లి శంకర్, సిలువేరు విజయ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ లను అమలు చేయాలి..

- **అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు ఇవ్వాలి..**
- **గ్రామీణ ఉపాధి కార్డులు అర్హులైన వారందరికీ ఇవ్వాలి. అందరికీ పనులు చూపాలి..**
- **స్థానిక సమస్యలు పరిష్కరించాలి...**
- **సిపిఎం ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా. ఇన్చార్జ్ ఎంపీడీవోకు వినతి..**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం తెలుగు గళం న్యూస్:

ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఇన్చార్జ్ ఎంపీడీవో శ్రీనివాస్ కు వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణంలో సొంత ఇల్లు లేని అద్దె ఇండ్లలో ఉంటున్న పేద మధ్యతరగతి ప్రజలు సుమారు 4000 మంది ఉన్నారని కానీ ఇందిరమ్మ ఇల్లు మాత్రం అరాకొరగా భద్రాచలం కు కేటాయిస్తున్నారని విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు. భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ (వందరోజుల పనులు) కార్డులు లేని వారికి ఇవ్వాలని, కార్డులు ఉన్నవారికి పనులు చూపించాలని డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణంలో నివాసం ఉంటూ ఇతర ప్రాంతాలకు వ్యవసాయ పనులకు వెళుతున్న వ్యవసాయ కార్మికులకు ఆత్మీయ భరోసా పథకం అమలు చేసి ఏడాదికి 12000 రూపాయలు ఇవ్వాలని అన్నారు. వృద్ధాప్య,వితంతు,ఒంటరి మహిళా పెన్షన్లు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి మంజూరు చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పింఛను 4000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణంలో వివిధ కాలనీలలో రోడ్లు, డ్రైన్లు, కరెంటు తదితర స్థానిక సమస్యలు పేరుకుపోయాయని తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రానున్న కాలంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం రాజీలేని పోరాటం నిర్వహిస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై. వెంకట రామారావు, పి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి పార్టీ సీనియర్ నాయకులు బిబిజి తిలక్,పట్టణ కమిటీ సభ్యులు నకిరీకంటి నాగరాజు, ఉస్తెల జ్యోతి,కొలగని రమేష్, కనక శ్రీ, కుంజా శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ నాయకులు రవీంద్ర, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బుయ్యని సౌభాగ్యం,మడకం పద్మ,రమాదేవి, సీతామహాలక్ష్మి, కుంజ విజయ, కాకా రమణ తదితరులు పాల్గొన్నారు.

# చర్మాన్ని యవ్వనంగా కనిపించేలా చేసే మైక్రో కరెంట్ ఫేషియల్స్ ట్రీట్‌మెంట్.. అసలేంటిది.. ఏం చేస్తారు..?

హెల్త్ న్యూస్, తెలుగు గళం న్యూస్, మే 30: చర్మ సంరక్షణలో ఇప్పుడు నాన్ ఇన్వేసివ్ ట్రీట్‌మెంట్లకు డిమాండ్ వేగంగా పెరుగుతోంది. ముఖ్యంగా శస్త్రచికిత్సలు లేకుండా సహజమైన అందాన్ని మెరుగుపరచే విధానాలపై యువత ఆసక్తి చూపుతోంది. ఈ క్రమంలో మైక్రోకరెంట్ ఫేషియల్స్ అనే స్కిన్ ట్రీట్‌మెంట్ ఇప్పుడు బ్యూటీ ప్రపంచంలో ట్రెండ్‌గా మారింది. దీనిని చాలామంది ముఖానికి వర్కౌట్ గా అభివర్ణిస్తున్నారు. సాధారణ ఫేషియల్స్ చర్మాన్ని శుభ్రపరచడం, మృదువుగా మార్చడం, పోషణ అందించడం వరకు మాత్రమే పరిమితమైతే, మైక్రోకరెంట్ ఫేషియల్స్ మాత్రం చర్మం కింద ఉన్న ముఖ కండరాలపై కూడా పనిచేస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఈ ఫేషియల్స్ ముఖ్యంగా 20ల చివరి నుంచి 40 ఏళ్ల మధ్య వయసున్నవారిలో ఎక్కువ ఆదరణ పొందుతున్నాయి. ముఖంలో ఉబ్బరం, చర్మం వదులుగా కనిపించడం, అలసట లక్షణాలు వంటి సమస్యలను శస్త్రచికిత్సల అవసరం లేకుండా తగ్గించుకోవాలనుకునే వారు ఈ చికిత్స వైపు మొగ్గు చూపుతున్నారు. సహజమైన మార్పులు రావడం, ముఖ ఆకృతి పూర్తిగా మారకుండా ఫ్రెష్ లుక్ ఇవ్వడం దీని ప్రత్యేకతగా చెబుతున్నారు.



కండరాలకు ఉద్దీపన ఉండాలి..


నిపుణులు చెబుతున్న ప్రకారం మన ముఖంలో మొత్తం 43 కండరాలు ఉంటాయి. ఇవే ముఖ కవళికలు, ఆకృతి, దృఢత్వానికి కారణం అవుతాయి. శరీరంలోని ఇతర కండరాల మాదిరిగానే ముఖ కండరాలు కూడా సరైన ఉద్దీపన లేకపోతే క్రమంగా బలహీనపడతాయి. మైక్రోకరెంట్ ట్రీట్‌మెంట్ ఈ కండరాలకు స్వల్ప ఎలక్ట్రిక్ ఉద్దీపన అందించి వాటిని యాక్టివ్‌గా ఉంచడంలో సహాయపడుతుంది. ఈ చికిత్స వల్ల ముఖ కండరాలు మరింత టోన్‌గా కనిపించి చర్మం గట్టిగా, లిఫ్ట్ అయినట్టుగా కనిపిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే ఇది చర్మ కణాల్లో ఏటీపీ అనే శక్తి ఉత్పత్తిని పెంచుతుందని పేర్కొంటున్నారు. ఏటీపీ పెరగడం వల్ల కొల్లాజెన్, ఎలాస్టిన్ ఉత్పత్తికి మద్దతు లభించి చర్మం దృఢత్వం, లవలేశం మెరుగుపడతాయి. మైక్రోకరెంట్ ఫేషియల్స్ రక్త ప్రసరణను కూడా మెరుగుపరుస్తాయని నిపుణులు చెబుతున్నారు. దీంతో చర్మానికి ఆక్సిజన్, పోషకాలు మెరుగ్గా చేరి ముఖం కాంతివంతంగా కనిపిస్తుంది. చికిత్స అనంతరం చాలా మందికి ముఖం తాజాగా, గ్లోతో కనిపించడం ఇందుకే అని వివరిస్తున్నారు.


తరచూ చేయిస్తేనే లాభం..

ముఖ ఆకృతిని సహజంగా మెరుగుపరచడంలో కూడా ఈ ట్రీట్‌మెంట్ ఉపయోగపడుతుందని చెబుతున్నారు. ముఖ్యంగా చెంపలు లిఫ్ట్ అయినట్టు, జాలైన్ స్పష్టంగా కనిపించేలా చేయడంలో మైక్రోకరెంట్ సహాయపడుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. అందుకే దీనిని ముఖానికి జిమ్ సెషన్‌తో పోలుస్తున్నారు. ఒక్కసారి ఈ ట్రీట్‌మెంట్ చేయించుకోవడం వల్ల కొంత తక్షణ ఫలితం కనిపించినా, దీర్ఘకాలిక ప్రయోజనాలు క్రమం తప్పకుండా చేయించుకుంటేనే కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు. శరీరానికి వ్యాయామం ఎలా నిరంతరం అవసరమో, ముఖ కండరాల టోన్‌ను నిలబెట్టుకోవడానికి కూడా క్రమబద్ధమైన సంరక్షణ అవసరమని వివరిస్తున్నారు. చర్మ సమస్యలు వచ్చిన తర్వాత చికిత్స చేయించుకోవడం కంటే ముందుగానే చర్మ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనుకునే వారు ఈ విధానాన్ని ఎక్కువగా ఎంచుకుంటున్నారని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా వయస్సు ప్రభావం మొదలయ్యే దశలో చర్మాన్ని సహజంగా ఆరోగ్యంగా ఉంచేందుకు ఈ ట్రీట్‌మెంట్ ఉపయోగపడుతుం

## లావుగా ఉన్నావని బాడీ షేమింగ్.. గోల్డ్ మెడల్‌తో నోళ్లు మూయించిన కృష్ణా జయశంకర్

స్పోర్ట్స్ న్యూస్ తెలుగు గళం న్యూస్, మే 30: జీవితం అందరికి ఒకేలా ఉండదు. సాధించిన విజయాల వెనుక కఠోర శ్రమ, అంతకు మించిన అవమానాలు ఎన్నో ఉంటాయి. అలాంటి అవమానాలు దిగమింగుకున్న క్రీడా కారిణి కృష్ణా జయశంకర్ ఇప్పుడు అందరి చేత ప్రశంసలు అందుకుంటోంది. తమిళనాడు రాష్ట్రానికి చెందిన కృష్ణా జయశంకర్ 29వ నేషనల్ సీనియర్ అథ్లెట్స్ ఫెడరేషన్ కాంపిటీషన్ 2026 లో షాట్ పుట్ విభాగంలో 17.35 మీటర్ల దూరం విసిరి బంగారు పతకం సాధించి వావ్ అనిపించింది. అంతే కాదు ఇండోర్ షాట్ పుట్?లో 16 మీటర్ల మార్క్ దాటిన తొలి భారతీయ మహిళగా చరిత్ర సృష్టించారు. అయితే క్రీడాకారులు కుటుంబమే అయినప్పటికీ ఆమె సాధించిన విజయం వెనుక ఆమె పడిన వేదన ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.




బాడీ షేమింగ్ తట్టుకుని:

కృష్ణా జయశంకర్ పేరెంట్స్ ఇద్దరూ క్రీడాకారులే. తండ్రి జయశంకర్ భారత పురుషుల బాస్కెట్‌బాల్ జట్టుకు కెప్టెన్ కాగా.. తల్లి ప్రసన్న భారత మహిళల బాస్కెట్‌బాల్ జట్టుకు సారథి. ఆ తర్వాత ఇద్దరూ కోచ్‌లుగా మారి ఆటతో ప్రయాణం కొనసాగించారు. దాంతో కృష్ణా జయశంకర్ కు చిన్ననాటి నుంచే క్రీడా వాతావరణం అలవాటు అయినా ఎదిగే కొద్దీ ఆమె బొద్దుగా ఉండే శరీరాకృతిని చూసి ఆమెను తోటివారు సూటిపోటి మాటలతో అవమానించేవారు. లావుగా ఉన్నావని నీవెలా క్రీడల్లో రాణించగలవు అంటూ బాడీ షేమింగ్ చేసేవారు. కొన్ని సందర్భాల్లో తన జెండర్ ను అవమానించేలా కొంత మంది మాటలు ఆమె మనసును గాయపరిచాయి. వారి మాటలతో ఆత్మవిశ్వాసం కోల్పోయిన ఆమె.. ఎనిమిది సార్లు జాతీయ సెలక్షన్స్‌లో విఫలమైంది.

ఎందరికో స్ఫూర్తి:

అలా అవమానాలకు ఎన్నో సార్లు కంటతడిపెట్టుకున్న కృష్ణ.. తనను అవమానిస్తున్న వారికి తన విజయాలే సమాధానంగా చూపాలని నిర్ణయించుకుంది. ఇక ఆటపై మరింత ఫోకస్ పెట్టి ఇటీవల తాను సాధించిన బంగారు పతకంతో తనను బాడీ షేమింగ్ చేసినవాళ్ల నోళ్లు మూయించింది. అమెరికాలో ఎన్సిఏఏ డివిజన్ 1 స్కాలర్‌షిప్ పొందిన ఏకైక భారత మహిళా షాట్‌పుటర్‌గానూ ఈమె రికార్డు సాధించింది. తదుపరి అవుట్‌డోర్ సీజన్‌పై దృష్టి పెట్టిన ఈ అథ్లెట్ కామన్‌వెల్త్, ఆసియా క్రీడలు.. ఆపై లాస్ ఏంజెలిస్ ఒలింపిక్స్-2028లో పాల్గొనడమే లక్ష్యంగా ముందుకు సాగుతూ ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

## ఫ్రెంచ్ ఓపెన్ ను భయపెడుతున్న ఎండలు

స్పోర్ట్స్ న్యూస్ తెలుగు గళం న్యూస్, మే 30: ప్రతిష్ఠాత్మక ఫ్రెంచ్ ఓపెన్ 2026 టోర్నమెంట్‌ను తీవ్రమైన ఎండలు బెంబేలెత్తిస్తున్నాయి. ఉష్ణోగ్రతలు 33 నుండి 35 డిగ్రీల సెల్సియస్‌కు చేరడంతో.. ఈ తీవ్రమైన ఎండల ప్రభావం టెన్నిస్ కోర్టులో అప్లెట్లకు దారితీసింది. సాధారణంగా చల్లటి వాతావరణంలో సాగే రోలాండ్ గారోస్ క్లే కోర్టుల సమరం, ఈసారి ఆఫ్రికా ఖండం నుండి వీస్తున్న తీవ్రమైన వేడి గాలుల కారణంగా ఆటగాళ్లను తీవ్రమైన డీహైడ్రేషన్, హీట్ స్ట్రోక్ వంటి ముప్పుల్లోకి నెట్టేసింది. తీవ్ర ఎండల కారణంగా ప్రపంచ నంబర్ వన్ ఆటగాడు, టోర్నమెంట్ ఫేవరెట్ జానిక్ సిన్నర్ అర్జెంటీనా ఆటగాడు జువాన్ మాన్యుయేల్ సెరుండోలో చేతిలో ఊహించని విధంగా ఓటమి పాలుకావడం అందరినీ షాక్‌కు గురిచేసింది. మ్యాచ్‌లో రెండు సెట్లు గెలిచి, మూడో సెట్‌లో 5-1తో తిరుగులేని ఆధిక్యంలో ఉన్న సిన్నర్, ఒక్కసారిగా తీవ్రమైన ఎండ కారణంగా తీవ్ర డీహైడ్రేషన్ తో ఇబ్బంది పడ్డాడు. కోర్టులోనే వైద్య సహాయం తీసుకున్నప్పటికీ కోలుకోలేక ఓడిపోయి టోర్నీ నుంచి నిష్క్రమించాడు. మరోవైపు, 20 ఏళ్ల యువ సంచలనం జకుబ్ మెన్‌సిక్ దాదాపు 4 గంటల 41 నిమిషాల పాటు సాగిన సుదీర్ఘ పోరాటంలో మరియానో నవోన్‌పై విజయం సాధించిన వెంటనే కోర్టులోనే కుప్పకూలిపోయాడు. కదల్లేని స్థితికి చేరుకున్న అతనికి ఐస్ ప్యాక్‌లతో ప్రాథమిక చికిత్స అందించి, వీల్ చైర్ సహాయంతో కోర్టు వెలుపలికి తీసుకువెళ్లాల్సి వచ్చింది. అనంతరం మెన్‌సిక్ మాట్లాడుతూ.. ఈ తరహా ప్రాణాంతక వాతావరణంలో మ్యాచ్‌లు ఆడించడం పూర్తిగా పిచ్చితనం అంటూ నిర్వాహకులపై తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు.



టోర్నమెంట్ నిలిపివేత!

ఈ వాతావరణ మార్పులు కేవలం ఆటగాళ్ల ఆరోగ్యాన్నే కాకుండా, టెన్నిస్ ఆట శైలిని కూడా పూర్తిగా మార్చివేశాయి. ఎండ తీవ్రతకు క్లే కోర్టులు ఎండిపోయి గట్టిపడకుండా ఉండేందుకు ప్రతి సెట్ ముగిసిన తర్వాత సిబ్బంది నీళ్లు మరియు ఉప్పును చల్లుతూ కోర్టులను తడపాల్సి వస్తోంది. అయితే, ఈ వేడి కారణంగా కోర్టు ఉపరితలం పొడిగా మారి బంతి గాలిలో అత్యంత వేగంగా దూసుకెళ్లడంతో పాటు, ఊహించని విధంగా ఎక్కువ బౌన్స్ అవుతోంది. ఇది సాధారణంగా నెమ్మదిగా సాగే క్లే కోర్టుల సహజ సిద్ధమైన శైలిని మార్చి, హార్డ్ కోర్టులను తలపించేలా చేస్తోంది. ఈ మార్పు పవర్‌ఫుల్ సర్వీసులు, అగ్రెసివ్ షాట్లు ఆడే అమెరికా, ఆస్ట్రేలియా ఆటగాళ్లకు కలిసి వస్తుండగా, సాంప్రదాయ క్లే కోర్టు ఆటగాళ్లకు కష్టంగా మారింది. ఈ వాతావరణ పరిస్థితులపై స్పందించిన లెజెండరీ ఆటగాడు నోవాక్ జకోవిచ్.. ఆటగాళ్ల భద్రత దృష్ట్యా అత్యంత వేడిగా ఉండే మధ్యాహ్న సమయాల్లో కాకుండా, మ్యాచ్‌లను సాయంత్రం లేదా లేట్ నైట్ సెషన్స్‌కు రీషెడ్యూల్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం టోర్నమెంట్ నిర్వాహకులు వెట్ బల్బ్ గ్లోబ్ టెంపరేచర్ నిబంధనల ప్రకారం కూలింగ్ బ్రేకులు ఇస్తున్నప్పటికీ, రాబోయే రోజుల్లో ఎండలు ఇలాగే కొనసాగితే మ్యాచ్‌లను తాత్కాలికంగా నిలిపివేయాల్సిన పరిస్థితులు తలెత్తవచ్చు.

# తమిళ స్టార్ హీరో అజిత్ తల్లి కన్నుమూత



తమిళ చిత్ర పరిశ్రమలో స్టార్ హీరో అజిత్ కుమార్ ఇంట్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆయన తల్లి మోహిని (84) శనివారం ఉదయం కన్నుమూశారు. గత కొన్ని నెలలుగా వృద్ధాప్య సమస్యలతో బాధ పడుతుండటంతో, చెన్నైలోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. అయితే పరిస్థితి విషమించడంతో ఆమె శనివారం ఉదయం తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు ధృవీకరించారు. రెండేళ్ల క్రితమే అజిత్ తన తండ్రి సుబ్రమణ్యంను కోల్పోగా.. ఇప్పుడు తల్లి కూడా దూరమవ్వడం ఆయన కుటుంబంలో పెద్ద లోటుగా మారింది. అజిత్‌కు తన తల్లిదండ్రులంటే ఎంతో ప్రాణమని, ఈ నష్టం ఆయనకు వ్యక్తిగతంగా తీరని లోటని ఆయన సన్నిహితులు పేర్కొంటున్నారు.

ఇటీవలే తన సినిమా కెరీర్, కార్ రేసింగ్‌పై దృష్టి పెట్టిన అజిత్, ప్రస్తుతం దుబాయ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. తల్లి మరణ వార్త విన్న వెంటనే ఆయన అత్యవసరంగా తమిళనాడుకు తిరిగి రావడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు సమాచారం. ఎలాంటి సినీ బ్యాక్‌గ్రౌండ్ లేకుండా స్వయంకృషితో కోట్లాది మంది అభిమానుల హృదయాలను గెలుచుకున్న అజిత్, తన విజయాల వెనుక కుటుంబ సభ్యుల మద్దతు ఎంతో ఉందని పలు సందర్భాల్లో చెప్పుకొచ్చారు. మోహిని మరణ వార్త తెలియగానే సోషల్ మీడియా వేదికగా అభిమానులు, సినీ రంగ ప్రముఖులు అజిత్ కుటుంబానికి తమ ఘన నివాళులు అర్పిస్తూ సెంటిమెంట్ మెసేజ్‌లు పోస్ట్ చేస్తున్నారు. కాగా, ఆదివారం చెన్నైలో మోహిని అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ వర్గాలు తెలిపాయి.

# మునుపెన్నడూ చేయని పాత్ర చేశా



యంగ్ బ్యూటీ శోభిత ధూళిపాళ ఎన్నో చిత్రాల్లో నటించి ఫుల్ ఫేమ్ రాబట్టుకుంది. మరీ ముఖ్యంగా అక్కినేని నాగచైతన్యను వివాహం చేసుకున్న తర్వాత మరింతగా వార్తల్లో నిలిచింది. పెళ్లికి ముందు తన బోల్డ్ లుక్స్, విభిన్నమైన పాత్రలతో సోషల్ మీడియాను, ఇండస్ట్రీని ఊపేసిన ఈ ముద్దుగుమ్మ.. పెళ్లి తర్వాత సినిమాలకు కాస్త బ్రేక్ ఇచ్చింది. ఇక ఇప్పుడు శోభిత తన సెకండ్ ఇన్నింగ్స్‌ను చాలా గ్రాండ్‌గా స్టార్ట్ చేయబోతోంది. తమిళంలో రాబోతున్న భారీ యాక్షన్ డ్రామా 'వెట్టువం' సినిమాలో ఆమె ఓ పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తోంది. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ పా రంజిత్ ఈ సినిమాను తెరకెక్కిస్తుండగా, నీలం ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఈ ప్రాజెక్ట్ నిర్మాణం జరుపుకుంటోంది. ఇందులో తమిళ హీరో ఆర్య విలన్ పాత్రలో నటిస్తుండటం విశేషం. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకుని శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ నేపథ్యంలో తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శోభిత ధూళిపాళ ఈ సినిమా గురించి, తన పాత్ర గురించి పలు ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది.

"నా నమ్మకం ప్రకారం.. నేను ఇప్పటివరకు చేసిన సినిమాలన్నింటిలో కెల్లా 'వెట్టువం' చాలా ఉత్తమమైనది. ఇది ఒక అసాధారణమైన కథతో వస్తున్న చిత్రం. ప్రేక్షకులు ఈ సినిమాను ఎప్పుడు చూస్తారా, అందులో నన్ను ఎలా రిసీవ్ చేసుకుంటారా అని నేను ఎంతో ఆత్రుతగా, ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాను. ఈ సినిమాలో నేను ఒక సరికొత్త క్రేజీ అవతారంలో కనిపించబోతున్నాను. నా కెరీర్‌లో మునుపెన్నడూ చేయని విధంగా ఇందులో భారీ యాక్షన్ సీన్స్, అలాగే అద్భుతమైన డ్యాన్స్ కూడా చేశాను. ఇది వివిధ కాలాల (డిఫరెంట్ టైమ్ పీరియడ్స్) నేపథ్యంలో సాగే ఒక అపోకలిప్టిక్ సినిమా కానుంది. కథలో హై డ్రామాతో పాటు ప్రేక్షకులను సీట్ ఎడ్జ్‌లో కూర్చోబెట్టే ఉత్కంఠభరితమైన క్షణాలు చాలా ఉన్నాయి" అని శోభిత ధూళిపాళ చెప్పుకొచ్చింది. పెళ్లి తర్వాత శోభిత నటిస్తున్న మొదటి సినిమా ఇదే కావడంతో, ఈ విభిన్నమైన యాక్షన్ థ్రిల్లర్‌పై అటు అభిమానుల్లోనూ, ఇటు ఇండస్ట్రీ వర్గాల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి.

# ఈ అభిమానం ఇలాగే ఉండాలి



శ్రద్ధాకపూర్ కొత్త రికార్డును నమోదు చేసింది. మే 2026 లెక్కల ప్రకారం ఇన్‌స్టాగ్రామ్‌లో అత్యధిక ఫాలోవర్లు కలిగిన కథానాయికగా ఆమె అవతరించింది. తాజాగా బయటకొచ్చిన అత్యధిక ఫాలోవర్లు కలిగిన టాప్ హీరోయిన్ల అధికారిక ఇన్‌స్టా జాబితాలో, మిగతా స్టార్ హీరోయిన్లందరినీ వెనక్కి నెట్టి, ఏకంగా 93 మిలియన్లు అనగా, 9కోట్ల 3లక్షల ఫాలోవర్లతో టాప్‌లో నిలిచింది శ్రద్ధాకపూర్.

ఈ పోటీలో శ్రద్ధాకు.. ప్రియాంక చోప్రా గట్టి పోటీనే ఇచ్చింది. 92 మిలియన్ల ఫాలోవర్లతో ఆమె రెండో స్థానంలో నిలవడం విశేషం. ఈ విజయంపై ఇన్‌స్టా ద్వారా శ్రద్ధా ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.. 'మీ అభిమానమే నాకు కొండంత బలం. ఈ అభిమానం కలకాలం ఇలాగే ఉండాలి' అని పేర్కొన్నది. ఎప్పటికప్పుడు మారే ఈ నంబర్ల రేస్‌లో ఈసారి మాత్రం శ్రద్ధా కపూర్ నంబర్‌వన్ అనిపించుకుంది. వచ్చే ఏడాది ఈ స్థానంలో మరో హీరోయిన్ ఉండొచ్చు.

# కొత్త సినిమా ప్రకటించిన సందీప్ రెడ్డి వంగా






స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా తాజాగా తన కొత్త సినిమాకు సంబంధించిన టైటిల్ పోస్టర్ రివీల్ చేస్తూ ఓ పోస్ట్ షేర్ చేశారు. అయితే.. ఈసారి ఈయన డైరెక్టర్‌గా కాకుండా సమర్పకుడిగా కొత్త అవతారం ఎత్తారు. ఈ చిత్రంలో 'మేము ఫేమస్', 'గోదారి గట్టు' ఫేమ్ యంగ్ హీరో సుమంత్ ప్రభాస్, '8 వసంతాలు' ఫేమ్ బ్యూటీ అనంతిక సనీల్ కుమార్ జంటగా నటిస్తుండగా.. వేణు గోపాల్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నాడు. భద్రకాళి పిక్చర్స్ బ్యానర్‌పై ప్రణయ్ రెడ్డి వంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సమర్పిస్తున్నారు. ఈ సందర్భంగా.. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన టైటిల్ పోస్టర్‌ను సందీప్ రెడ్డి వంగా రిలీజ్ చేస్తూ.. 'కథనం చెబుతున్నంత సేపు మనస్ఫూర్తిగా నవ్వుకున్నాను. ఈ వినోదం వెనుక బలమైన భావోద్వేగ స్పర్శ కూడా ఉంది. ఈ చిత్రాన్ని నేను మొదటిసారిగా సమర్పిస్తున్నాను. భద్రకాళి పిక్చర్స్ ఒక విలక్షణమైన మ్యూజికల్ రొమాంటిక్ కామెడీతో మీ ముందుకు వస్తోందని ప్రకటించడానికి సంతోషంగా ఉంది' అని ఓ పోస్ట్ షేర్ చేశాడు. కాగా.. ఈ సినిమాకు 'రోమాంచకం' అనే టైటిల్ ఫిక్స్ చెయ్యగా.. ప్రేమ, హాస్యం, ఉత్కంఠ అనే ఇంట్రెస్టింగ్ క్యాప్షన్‌ను జత చేశారు.

Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.